# కలం నిఘా

https://epaper.kalamnigha.in

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ : సోమవారం 18 మార్చి 2024 | తెలుగు దినపత్రిక | సంపుటి: 13, సంచిక : 348, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam



website: www.kalamnigha.com
e-paper: www.kalamnigha.in
ప్రపంచ నలు మూలల్లో
ఇక నుండి ఎక్కడైనా, ఆన్లైన డిజిటల్ లో
కలం నిఘా ను చదవండి, చదివించండి.
కలం నిఘా




## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

అమరావతి మార్చి 17 (నిఘా న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో రేపట్నుంచి (మార్చి 18) పదో తరగతి 2024 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు కొనసాగనున్నాయి. ఏడు సబ్జెక్ట్‌లకు టెన్త్ పరీక్షలు జరుగుతాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3,473 ఎగ్జాం సెంటర్లను విద్యాశాఖ సిద్ధం చేసింది. ప్రధాన పరీక్షలు 28వ తేదీతో ముగియ నుండగా మిగతా రెండు రోజులు

మిగతా 2లో..



## జగన్ ను దింపాలని ప్రజలు నిర్ణయించారు

- జగన్ పాలనపై విరుచుకు పడ్డ పవన్ చంద్రబాబు
- జగన్ పేరెత్త కుండానే ప్రధాని విమర్శలు
- అన్నాచెల్లెళ్లు ఇద్దరూ ఒక్కటే అన్న ప్రధాని
- ఎన్డీఏకు 400 సీట్లు ఇవ్వాలన్న ప్రధాని
- బొప్పూడిలో ప్రజాగళం బహిరంగ సభ

2 లో..





## పవన్ వాళ్లను కిందికి దిగమని చెప్పు

**బహిరంగ సభలో లైట్ టవర్లు ఎక్కిన వారిపై మోది చిరుకోపం**

పల్నాడు మార్చ్ 17 (నిఘా న్యూస్) ప్రజాగళం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగిస్తుండగా మధ్యలో ప్రధాని నరేంద్ర మోదీ జోక్యం చేసుకున్నారు. పవన్ మాట్లాడు తుండగాపవన్ కల్యాణ్ అంటూ మోదీ ఒక్కసారిగా పైకి లేవడంతో ఏం జరిగిందోనని అందరూ సైలెంట్ అయిపోయారు. సభా ప్రాంగణంలో లైట్ టవర్ల పైకి

మిగతా 2లో..

## కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజకీయం చూపిస్తా

- ఇప్పటి వరకు ఓ లెక్క ఇక నుండి మరో లెక్క
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం
- త్వరలోనే వాళ్లందరి అకౌంట్లలో డబ్బులు
- కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ముఖ్యమంత్రి మీట్ ది ప్రెస్

### నేటి వరకు ముఖ్యమంత్రిగా నిబద్ధతతో పనిచేశాను

### రైతుబంధు పేరుతో గుట్టలు పుట్టలకు డబ్బులు ఇవ్వము

### కాంగ్రెస్ గేట్లు తెరిచాము ఇక మిగిలేది ఆ ముగ్గురే

హైదరాబాద్ మార్చ్ 17 (నిఘా న్యూస్) వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మీట్ ది మీడియా కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ఇన్ని రోజులు సీఎంగా తన పాలన అందించాలనని ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో పార్టీ అధ్యక్షునిగా తన రాజకీయం చూపిస్తానని కీలక వ్యాఖ్యలు చేశారు. గేట్లు కూడా తెరిచానని పార్టీని కూల గొడతానంటే చూస్తూ ఊరుకోనంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు. అన్నదాతలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త వినిపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఆదివారం మీట్ ది మీడియా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు. భవిష్యత్తులో రైతుబంధు పేరుతో గుట్టలు, చెట్లు, లేవుట్లకు డబ్బులు ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలా ఇవ్వడం కుదరదని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఐదు ఎకరాలలోపు ఉన్న దాదాపు 62 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందించామని పేర్కొన్నారు. ఇంకా రైతు భరోసా అందని రైతుల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాళ్లకు కూడా త్వరలోనే రైతు భరోసా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజులు నిబద్ధతతో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజాపాలన అందించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ప్రజలు స్వేచ్ఛ కోరు కొని కాంగ్రెస్

మిగతా 2లో..




## ఎన్నికల విధుల్లో చేరని వారిపై చర్యలు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**



అమరావతి మార్చి 17 (నిఘా న్యూస్) ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్లను, పోస్టర్లు , కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాష్ట్ర సచివాలయం పరిసర ప్రాంతాల్లోను, కరకట్ట మార్గంలోనూ అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులను

మిగతా 2లో..



## రేవంత్ కు తప్పిన ముప్పు

- మంత్రుల బృందం ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్
- రేవంత్ రెడ్డితో పాటు, భట్టి, మంత్రి పొన్నం, దీప్ దాస్ మున్షీ
- ఇండిగో విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎమర్జెన్సీ లాండింగ్
- గంటన్నర ఆలస్యంగా రాహుల్ మీటింగ్ కు హాజరు

2లో..

## కాంగ్రెస్‌లో చేరిన దానం



హైదరాబాద్ మార్చ్ 17 (నిఘా న్యూస్) భారాస ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## తెలంగాణకు వర్ష సూచన

**నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం**
**బులిటెన్ విడుదల చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

హైదరాబాద్ మార్చి 17 (నిఘా న్యూస్) ఎండలు మండిపోతున్న వేళ భారత వాతావరణ విభాగం హైదరాబాద్ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. రానున్న నాలుగు రోజులు తెలంగాణకు వర్ష సూచన చేసింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం బులిటెన్ విడుదల చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో ఆదివారం వర్షాలు కురిసే

మిగతా 2లో..



**కవిత బినామీలు...**

## అప్రూవర్‌గా మారారన్న కిషన్ రెడ్డి

**లిక్కర్ వ్యాపారాలు చేసి బిజేపీపై విమర్శ లేందని మండిపాటు**

**అవినీతి పరులను వదిలే ప్రసక్తే లేదని వ్యాఖ్య**

**బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్**

హైదరాబాద్ మార్చి 17 (నిఘా న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఆమెను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈడీ కార్యాలయంలో ఆమె విచారణను ఎదుర్కొంటున్నారు. కవిత అరెస్ట్ నేపథ్యంలో బీజేపీపై బీఆర్ఎస్ శ్రేణులు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు స్పందిస్తూ కవిత అరెస్ట్ తో బీజేపీకి సంబంధం లేదని చెప్పారు. కవిత పీఏ, బినామీలు అప్రూవర్ గా మారి లిక్కర్ స్కామ్ వివరాలను ఇస్తున్నారని తెలిపారు. బినామీలతో లిక్కర్ వ్యాపారాలు చేసి మా పార్టీపై విమర్శలు గుప్పిస్తారా అని మండిపడ్డారు. ఈడీ అనేది ఒక స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని,దానికి అధికారాలు ఉంటాయని చెప్పారు. అవినీతి పరులను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని కవిత చెప్పాలని అన్నారు. హైదరాబాద్ లో అసదుద్దీన్ ఒవైసీని ఓడిస్తామని చెప్పారు. బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ బీజేపీలో చేరారు.

## రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలి

- లేనిపక్షంలో కేసీఆర్ కు పట్టిన గతే పడుతుంది
- మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరిక

నాచారం మార్చి 17 (నిఘా న్యూస్) మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నలాంటి వాడు అని ఆయన ఆశీర్వాదం ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈటల చెప్పుకొచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న కొంపల్లి అల్వాల్ ఫ్లైఓవర్ కోసం కొన్ని ఎకరాల భూమిని మోడీ కేటాయించారని చెప్పిన సీఎం మళ్లీ అదే

మిగతా 2లో..





2లో..

## పీపుల్స్ ప్లాజాలో శారీ రన్

**హాజరైన నారా బ్రాహ్మణి**
**వేల సంఖ్యలో హాజరై పరుగులు తీసిన మహిళలు**
**తనైరా, జేజే యాక్టివ్ కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహణ**



## వంద కోట్ల ముడుపులపై ప్రశ్నలవర్షం

- లిక్కర్ పాలసీలో సంపాదించిన 192 కోట్ల సంగతి ఏమిటి
- కవిత తొలి రోజు ఈడీ విచారణ పూర్తి
- కవితకు ధైర్యం చెప్పిన కేటీఆర్ హరీష్ రావు

న్యూఢిల్లీ మార్చ్ 17 (నిఘా న్యూస్)ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తొలిరోజు ఈడీ విచారణ ముగిసింది. తొలి రోజే ఆమెపై ఈడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ ప్రక్రియను అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. ఆప్ కు ఇచ్చిన రూ. 100 కోట్ల ముడుపులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఎవరెవరు డబ్బులు సమకూర్చారనే ఆధారాలను కూడా చూపిస్తూ ఆమెను ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ ద్వారా సంపాదించిన రూ. 192 కోట్ల సంగతి ఏమిటని అడిగారు. డబ్బులు ఎక్కడెక్కడ పెట్టుబడులుగా పెట్టారని ప్రశ్నించారు. ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానాలు చెప్పిన

మిగతా 2లో..





## కాంగ్రెస్ అధ్యక్షునిగా
# రాజకీయం చూపిస్తా

మొదటిపేజీ తరువాయి..
పార్టీకి అధికారం ఇచ్చారని రేవంత్ తెలిపారు. గతంలో అభివృద్ధి, సంక్షేమం పేరుతో కేసీఆర్ రాచరిక పాలన చేశారని ప్రజలు నిరసనలు చేయ కుండా అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ నిర్బంధానికి గురైందని అభిప్రాయపడ్డారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అన్ని గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 26 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, 8 లక్షల కుటుంబాలు రూ.500 సిలిండర్ అందుకున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద,42 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్‌ను వినియోగించు కుంటున్నారని తెలిపారు. మరోవైపు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కేసీఆర్ నాశనం చేశారని రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వాహన రిజిస్ట్రేషన్‌లో టీఆర్ఎస్‌కు నఖలుగానే టీఎస్ తీసుకొచ్చారని ఆరోపించారు. అటు తెలంగాణ అధికారిక చిహ్నంలోనూ, తెలంగాణ తల్లి విగ్రహంలోనూ ఇలా అన్నింటా రాచరిక పోకడలే కనిపించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కటిగా అన్నింటినీ ప్రక్షాళణ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు.

**గేట్లు తెరిచా, ఇక నా రాజకీయం చూపిస్తా,**

ఇన్ని రోజులు ఒక సీఎం హోదాలో ఎంతో నిబద్ధతగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా రోజుకు 18 గంటలు పని చేస్తున్నానని తెలిపిన రేవంత్ రెడ్డి ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో ఇక నుంచి పార్టీ అధ్యక్షుడిగా తన రాజకీయం చూపిస్తానంటూ చెప్పుకొచ్చారు. ఈరోజే గేట్లు తెరిచామని, ఇక బీఆర్ఎస్ ఖాళీ అవటం ఖాయమని చెప్పుకొచ్చారు. వంద రోజులుగా ప్రజాస్వామ్య బద్ధంగా, ఎలాంటి ఫిరాయింపులు లేకుండా పాలన చేశామని, కానీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎప్పుడెప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడదామని కుట్రలు చేస్తుంటూ చూస్తూ ఊరుకోమని హెచ్చరికలు జారీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

# పవన్ వాళ్లను కిందికి దిగమని చెప్పు
## ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..
వివిధ పార్టీల కార్యకర్తలు ఎక్కడాన్ని గమనించిన ప్రధాని మోదీ చిరుకోపం ప్రదర్శించారు. పవన్, వాళ్లను కిందికి దించమని పోలీసులకు చెప్పు అని సూచించారు. "లైట్ టవర్స్ నుంచి దిగిపోండి. మీ ప్రాణాలు ఎంతో విలువైనవి. ఆ లైట్ టవర్లకు కరెంటు ఉంటుంది. కరెంటు తీగలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. ప్రమాదాలు జరిగితే ఎంతో బాధగా ఉంటుంది" అని మోదీ పేర్కొన్నారు. మోదీ కొంచెం గట్టిగానే చెప్పడంతో లైట్ టవర్లు ఎక్కినవారంతా వెంటనే దిగిపోయారు. అనంతరం పవన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# తెలంగాణకు వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి..
అవకాశం ఉందని సూచించింది. ఇక సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం సిద్దిపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కూడా వానలు పడతాయని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్గొండ, భూపాలపల్లి, మంచిర్యాల, ములుగు, వరంగల్, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలకు బుధవారం వర్ష సూచన ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేస్తున్నట్టు హెచ్చరించింది. వర్షాల ప్రభావంతో వచ్చే నాలుగు రోజులు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెప్పింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మినహా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల లోపే నమోదవుతాయని వాతావరణ విభాగం అంచనా వేసింది.

# ఎన్నికల విధుల్లో చేరని వారిపై చర్యలు

మొదటపేజీ తరువాయి..
ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే తొలగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ను ఆయన ఆదేశించారు. ఇంకా విధుల్లో చేరని ఎన్నికల అధికారులపై తక్షతమే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాఆయనసమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్ప నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను, 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని జిల్లాలకు సంబందించి జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు ఇప్పటి వరకూ తమకు అందకపోవడం వల్ల రాష్ట్ర ఎన్నికల నిర్వహణ ప్రణాళికను సమగ్ర స్థాయిలో రూపొందించ లేక పోయామనే విషయాన్ని సంబందిత జిల్లాల ఎన్నికల అధికారులు గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఇంక ఏమాత్రము ఆలస్యం చేయకుండా నేటి సాయంత్రం లోపు తమ కార్యాలయానికి జిల్లా ఎన్నికల నిర్వహణా ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. సి-విజిల్లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజు, మీడియాలో ప్రచురితమయ్యే ఫిర్యాదులపై,ఇతర ఫిర్యాదులపై 24 గంటల్లో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర హైకోర్టులో దాఖలైన పలు కేసులపై తీసుకున్న చర్యలను ఆయన సమీక్షిస్తూ కేసులకు సంబందించి వాస్తవ నివేదికను తమకు వెంటనే అందజేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్ట్రీరియల్ అధికారులు ఇచ్చే ప్రతిపాదనలను వెంటనే హోమ్ శాఖకు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవో లు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, జాయిన్ సీఈఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈవోలు కె. విశ్వేశ్వరరావు, ఎస్.మల్లిబాబు, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ కు తప్పిన ముప్పు

హైదరాబాద్ మార్చి 17 (నిఘా న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సభ ముంబయిలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సభకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి విమానంలో బయలు దేరగా టేకాఫ్ అయిన కాసేపట్లోనే ఎమెర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే సాంకేతిక లోపం తలెత్తటంతో మళ్లీ వెంటనే శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సాంకేతిక సమస్య కారణంగా వీరి ముంబయి ప్రయాణం దాదాపు గంటన్నర పాటు ఆలస్యమైనట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం సుమారు రెండున్నర సమయంలో ఇండిగో విమానంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ అందరూ కలిసి వెళ్లాల్సి ఉంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి సహా మిగతా నేతలంతా ముంబయికి వెళ్లాల్సిన ఇండిగో విమానంలో కూర్చోగా, టేకాఫ్ అయింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా ఇంజన్ వేడెక్కడం గమనించిన పైలట్. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి విమానాన్ని ఎమెర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్టయింది. అయితే ఎయిర్ పోర్ట్ అధికారులు విమానాన్ని సిద్ధం చేసేవరకు సీఎం రేవంత్ రెడ్డి సహా మిగతా పెద్దలు ఎయిర్ పోర్టులోనే వేచి ఉండాల్సి వచ్చింది. సుమారు గంటన్నర తర్వాత మరమ్మతులు పూర్తవ్వడంతో విమానం ముంబయికి బయలుదేరింది.




# జగన్ ను దింపాలని ప్రజలు నిర్ణయించారు

పల్నాడు మార్చి 17 (నిఘా న్యూస్) ప్రజాగళం సభ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు గుప్పించారు. వారు వాడుకుని వదిలేసే రకం అంటూ ఎద్దేవా చేశారు. అందుకే ఎన్నికలకు ముందే ఇండియా కూటమిలో విబేధాలు బయట పడ్డాయని అన్నారు. ఇక ఏపీలో వైసీపీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదన్న మోదీ, రెండూ ఒకటేనని అన్నారు. ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని ఆరోపించారు. ఏపీలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని, రెండూ ఒకటేనని ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. వారిద్దరి మధ్య రహస్య ఒప్పందం ఉందని అన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో టీడీపీ, బీజేపీ, జనసేన సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగళం సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీపై విమర్శలు చేశారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెండు సంకల్పాలు తీసుకోవాలన్న మోదీ, కేంద్రంలో ఎన్డీయే సర్కారును ఏర్పాటు చేయటం, రెండోది ఏపీలోని అవినీతి ప్రభుత్వం గద్దెదించడం అని అన్నారు. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుబడిందన్న మోదీ. ఏపీ అభివృద్ధి కావాలని అనుకుంటే ఎన్డీయే కూటమికి ఓటేయాలని కోరారు. ఏపీలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదనీ, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని మోదీ విమర్శించారు.

**వారు వాడుకుని వదిలేసే రకం**

బొప్పూడి సభలో కాంగ్రెస్ పార్టీపైనా మోదీ విమర్శలు గుప్పించారు. వారు వాడుకుని వదిలేస్తారని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమిలో ఒకపార్టీ అంటే మరో పార్టీకి పడదని అన్నారు. ఎన్నికలకు ముందే విభేదాలు బయట పడ్డాయని ఎన్నికల తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించాలని సెటైర్లు వేశారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామ్య పార్టీలను కలుపుకుని వెళ్తామన్న మోదీ కాంగ్రెస్ పార్టీ మాత్రం వాడుకుని వదిలేస్తుందని ఎద్దేవా చేశారు.

**రాముడంటే గుర్తొచ్చేది ఆయనే**

ప్రజాగళం సభలో ప్రధాని మోదీ ఎన్టీఆర్ గురించి ప్రస్తావించారు. రాముడన్నా, కృష్ణుడన్నా గుర్తొచ్చేది నందమూరి తారక రామారావేనని అన్నారు. రాముడు, కృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా వంద రూపాయల వెండి నాణెం



విడుదల చేసినట్లు గుర్తు చేశారు. తెలుగువారికి కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానంతోనే టీడీపీ పుట్టినట్లు మోదీ గుర్తు చేశారు. ఇక ఐదేళ్లలో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని మోదీ ప్రస్తావించారు. ఏపీ ఆవాస్ యోజన, జలజీవన్ మిషన్, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ పథకాల వలన కలిగిన లబ్ధిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని ఆశీర్వదించాలని కోరారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో సీఎం జగన్ మీద పెద్దగా విమర్శల జోలికి పోలేదు. జగన్ పేరును కేవలం ఒక్కసారి మాత్రమే ప్రస్తావించారు. ప్రసంగంలో ఎన్డీయే విజయాలు వివరించిన మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కాంగ్రెస్, జగన్ పార్టీ ఒకటేనని విమర్శించారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..
ఓరియంటల్, ఒకేషనల్ పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు జరపనున్నారు. పేపర్ లీకేజీ వంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఇన్విజలేటర్లతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకు రాకుండా నిషేధించారు. 130 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు 7, 25,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6,23,092 మంది ఉండగా గత ఏడాది ఫెయిలై అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. లీకేజీలను అరికట్టేందుకు ప్రశ్నాపత్రానికి ప్రత్యేక యూనిక్ కోడ్ నంబర్ ప్రింట్ చేశారు. ఈ యూనిక్ కోడ్ ద్వారా ఏ సెంటర్ నుంచి ఎవరు పేపర్ లీక్ చేశారో క్షణాల్లో తెలుసుకునేలా కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.45 నిమిషాల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. హాల్ టిక్కెట్లు చూపితే ఆర్టీసీ బస్సులో టెన్త్ విద్యార్థులకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించారు.0866-2974540 నంబర్‌తో రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్‌తోపాటు ప్రతీ జిల్లాలో కలెక్టర్లు, డిఇఓల పర్యవేక్షణలో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. ప్రతీ జిల్లాకి ఒక పరిశీలకుడు, రాష్ట్ర వ్యాప్తంగా 156 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 682 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 3473 చీఫ్ సూపరింటెండెంట్లు, 35,119 మంది ఇన్విజలేటర్లు, 3473 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించారు. పరీక్షల అనంతరం ఈ నెల 31 నుంచే టెన్త్ స్పాట్ వాల్యూయేషన్ జరపనున్నారు. మరో వైపు తెలంగాణలోనూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు విద్యార్థులకు సూచిస్తున్నారు. ఒక్క నిమిషం నిబంధనను ఎత్తివేసి 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చినట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించింది. దీంతో 9.35 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మొత్తం 2,676 కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. రెండు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధించనున్నారు.

# రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలి

మొదటిపేజీ తరువాయి..
నోటితో ప్రధానిని తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో కేసీఆర్ కూడా అలాగనే మాట్లాడారని ఆయన కూడా పెట్టిన పట్టిన గతి రేవంత్ రెడ్డి కూడా పడుతుందని హెచ్చరించారు. నోరు ఒళ్ళు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడాలని రేవంత్ రెడ్డికి ఈటెల హెచ్చరించారు. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధం లేరని అన్నారు. కేటీఆర్ ఫోన్ ట్రాపింగ్ చేశారని విమర్శించిన రేవంత్ రెడ్డి కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఖబర్దార్ అని వార్నింగ్ ఇచ్చారు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతున్నట్లు రేవంత్ రెడ్డి వివరిస్తున్నా



రని రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నారో ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నారో రికార్డులు అవుతున్నాయి అన్నారు. ఒక రాష్ట్రంలో ఉండి నేనే అన్ని అనుకుంటున్నావు అని నిన్న వీక్షించే వారు కూడా ఉన్నారని మర్చిపోకు అంటూ వార్నింగ్ ఇచ్చారు. మల్కాజ్గిరిలో ఎవరు వచ్చినా ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా గెలిచేది బిజెపిని లీటరు రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద కోట్ల ముడుపులపై
# ప్రశ్నల వర్షం




మొదటిపేజీ తరువాయి..
కవిత. మరి కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు. కాగా ఢిల్లీలో ఈడీ కస్టడీలో ఉన్న కవిత ఈడీ కార్యాలయంలో కవితను కలిసిన కుటుంబ సభ్యులు న్యాయ పోరాటం చేద్దామని ధైర్యం చెప్పిన వైనం. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆమెను వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతించింది. ఈ నెల 23 వరకు కవితను విచారించేందుకు ఈడీకి అనుమతిని ఇచ్చింది. మరోవైపు కాసేపటి క్రితం కవితను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో ఆమె భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీశ్ రావు కలిశారు. కవిత యోగ, క్షేమాలను వీరు కనుక్కున్నారు. ఈ కేసులో న్యాయపోరాటం చేద్దామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాది మోహిత్ రావు కూడా కవితను కలిశారు. ప్రతిరోజు కవితను కుటుంబ సభ్యులు, ఆమె న్యాయవాదులు కలుసుకునే వెసులుబాటును కోర్టు కల్పించిన సంగతి తెలిసిందే. కుటుంబ భోజనం తెప్పించుకోవడానికి కూడా కోర్టు అనుమతించింది.

# పీపుల్స్ ప్లాజాలో శారీ రన్

హైదరాబాద్ మార్చి 17 (నిఘా న్యూస్) తనైరా కంపెనీతో పాటు బెంగళూరుకు చెందిన ఫిట్ నెస్ కంపెనీ జేజే యాక్టివ్ ఆదివారం నిర్వహించిన శారీ రన్' కార్యక్రమం విజయవంతం అయింది. పీపుల్స్ ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. దాదాపు 3 వేల మందికి పైగా మహిళలు చీరకట్టులో పరుగులు పెట్టారు. ఉదయం 6:30 గంటలకు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారా బ్రాహ్మణి మాట్లాడుతూ సంప్రదాయ చీరకట్టుతో మహిళలకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని చెప్పారు. మహిళా సాధికారికతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు బ్రాహ్మణితో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ప్రోగ్రాం నిర్వాహకులు తనైరా సీఈవో అంబుజ్ నారాయణ్ మాట్లాడుతూ మహిళలకు చీరలు ప్రత్యేక గౌరవాన్ని, హుందాతనాన్ని కల్పిస్తాయని అన్నారు. జేజే యాక్టివ్ కంపెనీ తరపున కోచ్ ప్రమోద్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.










# బషీరాబాద్ బిజెపిలో చేరికలు

### బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్



**తాండూరు, మార్చి 17 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గ గ్రామంలోని, హంఖ్యా నాయక్ తండాలోని యువకులు బిజెపి పార్టీ బషీరాబాద్ మండల అధ్యక్షులు గిరిజాపురం రాఘవేందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రావు, బిజెపి నాయకులు బంటారం భద్రేశ్వర్ యువకులకు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గిరిజాపురం రాఘవేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి చేవెళ్ల నియోజకవర్గం నుండి ఎంపీగా బరిలో ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డిని మెజార్టీ ఓట్లతో గెలిపిస్తామని పేర్కొన్నారు.

# పొంగులేటిని కలిసిన గడ్డం రవి



**రామంతపూర్, మార్చి 17( నిఘా న్యూస్):** రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, ప్రజాసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం రవికుమార్ కు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేయాలని సూచించారు. గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని గెలుపు కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు.

# నాచారంలో టి ఎమ్మార్పీఎస్ నిరసన



**నాచారం, మార్చ్ 17 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా నాచారంలో టి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీను పిలుపు మేరకు నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొరపాక అంజి మాదిగ పల్లెర్ల నరేష్ మాదిగ ఎల్లా సంతోష్ కుమార్ మాదిగ, పెద్దంటే నరేష్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తక్షణమే భేషరతుగా కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోనిరంతరంగా నిరసనలు తెలుపుతాము. రానున్న రోజుల్లో టిఎంఆర్పిఎస్ తగిన బుద్ధి చెప్తాం అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఒక మహిళను ఎన్నికల షెడ్యూల్ కు ముందు రోజు అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. మొన్న ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపినందుకు అరెస్ట్ చేశారు. అది మాకు కొత్త ఏమి కాదన్నారు. ఎన్ని అరెస్టు చేసిన భయపడేది లేదన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మొత్తం నిరసన సెగ మొదలవుతుందన్నారు.

# గోవిందపురంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అడ్డగూడూరు, మార్చి 17 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండలం గోవిందపురం గ్రామంలో కనుకామత పాఠశాలలో 2011-2012 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. గోవిందపురం సెయింట్ విన్సెంట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి ఒకరి కొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులను శాలువా మెమోంటోలతో సన్మానించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# ఉప్పల్ లో పరమేశ్వర్ రెడ్డి ప్రజా దర్బార్



**ఉప్పల్, మార్చి 17 (నిఘా న్యూస్):** ప్రజా దర్బార్ లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గం లోని హబ్సిగూడ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంప్ కాలనీల ప్రజలు ఆదివారం కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ప్రజలను వివరంగా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ చింతల బాబు రావు బస్తి వాసులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ తో ఈటల సమావేశం



**ఉప్పల్, మార్చి 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ సూర్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఉప్పల్ గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్స్ తో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి షామీర్పేట్ ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండే నాయకుడు రాజకీయంలో ఆటుపోట్లు తెలిసిన నాయకుడు అందరికీ ఇష్టమైన నాయకుడు ఈటల రాజేందర్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రస్థానానికి రావడానికి కారణం మోడీ,ప్రపంచ దేశాలలో డిజిటలైజేషన్ అభివృద్ధికి పది సంవత్సరాలు పడితే మోడీ ద్వారా మనకు మూడు సంవత్సరాలలో భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని జీఎస్టీ అమలు పరచిన మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో మూడో స్థానానికి తీసుకెళ్లాడని మోడీకి పాలన విషయంలో అలసట ఆయాసం లేవని నిత్యం ధర్మం దేశం ప్రజలు అని ఆలోచించే గొప్ప నాయకుడు మోడీ అని అన్నారు. ఈసారి మోడీ ని ప్రధానమంత్రి చేస్తే ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రస్థానంగా నిలుస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ నుండి నాకు అవకాశం ఇచ్చి ధర్మాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు డాక్టర్ శిల్పారెడ్డి, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ షామీర్పేట ధర్మారెడ్డి తిందేరు హనుమంతరావు, వై.సత్యనారాయణ, ఎనుముల మహేష్ కుమార్, మార్నేని ఫణిందర్,చంద్రమౌళి, పర్వేష్ కుమార్ సింగ్,గౌరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, రేవల్లి రాజు, కొల్లు బాలరాజ్, జాజుల నగేష్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, వర్కల రాజేందర్ గౌడ్, బౌరంపేట మురళి, నాని నాగరాజు గౌడ్, శ్రీధర్ గుప్తా, శ్రీరామ్ జ్యోతి, మద్దెల పద్మ, మేనక, గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ షామీర్పేట యాదిరెడ్డి వెంకటయ్య గౌడ్ మేకల వెంకట్ రెడ్డి,గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్ సభ్యులు బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద


### హర్షం వ్యక్తపరిచిన సర్దార్ పాపన్న గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్



**రామడుగు, మార్చి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేరెళ్ల శారద గౌడ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ముత్యం శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం జెడ్పిటిసిగా పనిచేసి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పలు సేవలు అందించిన నేరెళ్ల శారద గౌడ్ సామాన్య గీతకుటుంబంలో జన్మించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా ఎదగడం సంతోష కరమని ఆయన పేర్కొన్నారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఒకే పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. వీరికి మహిళా కమిషన్ చైర్మన్ ఇవ్వడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వీరు మహిళా కమిషన్ చైర్మన్ గా మహిళా సమస్యలపై స్పందిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తారని, మహిళ లోకానికి అండగా నిలబడతారని ముత్యం శంకర్ గౌడ్ ఆకాంక్షించారు.

# శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ బాధలకు శాశ్వత పరిష్కారం

### 25 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి



**చిలుకా నగర్, మార్చి 17 (నిఘా న్యూస్):** మొన్నటివరకు అధికార పార్టీ ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఉన్నా తీరని చిల్కానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ వాసుల కష్టాలు ఒక్కోక్కటిగా తీరుతున్నాయి. మల్కాజ్ గిరి ఎంపీగా ఉండి ఉప్పల్ సమస్యలపై అవగాహన ఉన్న రేవంత్ రెడ్డి సీఎం కావటం, సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమశ్వర్ రెడ్డి ఉండటంతో పెండింగ్ పనులకు చకచకా అనుమతులు వస్తున్నాయి. ఇటీవలే చిల్కానగర్ ముస్లిం ,కురుమ ,రెడ్డి ,గ్రేవ్ యార్డ్ల అభివృద్ధికి 55 లక్షలు నిధులు కేటాయించిన సంగతి మనకు తెలిసిందే, చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న శ్రీనగర్ కాలనీ వాసుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. సీఎం రేవంత్ రెడ్డి విషయం తెలియజేయగానే వెంటనే దాదాపు25 లక్షల రూపాయల నిధులు ఇచ్చి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికీ పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు చెప్తూ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తామంతా ఇక రేవంత్ రెడ్డి వెంటే అంటూ కాలనీ వాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధీర్,బోళ్లమల్ల యాదయ్య,తూముకుంట బాలరెడ్డి,చిట్టెం రాంరెడ్డి,సల్ల ప్రభాకర్,కర్రె శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి,బ్రహ్మ చారి చంద్రం,జగదీష్,సంతోష్ పాల్గొన్నారు.

# టీకాలతోనే ఆరోగ్యం సురక్షితం

### చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక



**వికారాబాద్, మార్చి 17 (నిఘా న్యూస్):** పుట్టిన నవజాత శిశువు నుండి చిన్నారులందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ ఎదుగుదలలో పురోగతి సాధించాలంటే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి అని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక వెల్లడించారు. దీంతోపాటు వ్యాధి నిరోధక టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుతాయని స్పష్టం చేశారు. జాతీయ టీకాల దినోత్సవంను పురస్కరించుకొని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలైన ప్రతి శిశువుకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలోని చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమం అనే ఒక వ్యవస్థనే, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమాన్ని వైద్య శాఖ ఏర్పాటు చేసిందనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి బుధవారం, ప్రతి శనివారం గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులకు ప్రత్యేక వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు ఇస్తారని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను వివరించారు. వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం వలన చిన్నారులలో రోగ నిరోధక శక్తి వ్యవస్థ పెరుగుతుందని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం మూలాన శిశువుల శరీరంలో ప్రవేశించే వైరస్ లు, బ్యాక్టీరియా క్రిములతో పోరాడే శక్తి పెరుగుతుంది. అని అన్నారు. తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. రోగ నిరోధక శక్తి ప్రేరేపించడంలో టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పుట్టిన నవజాత శిశువు నుండి, చిన్నారులకు చిన్నారుల వయసుల వారిగా టీకాలు ఇప్పించాలని కోరారు. వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ఇప్పించడంతో చిన్నారులకు చాలా రోగాలు దరి చేరవని తెలిపారు. ఒకవేళ తదితర వ్యాధులు సంక్రమించిన కానీ వ్యాధి తీవ్రత ఉండదని సూచించారు. త్వరగా కోలుకోవడానికి టీకాలు ఉపయోగపడతాయని టీకాల ఉపయోగం తెలిపారు. క్రమం తప్పకుండా డాక్టర్లు సూచించిన ప్రకారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పిస్తే రోగాల వ్యాప్తి తగ్గుతుందని స్పష్టం చేశారు. 95 శాతం వ్యాధి నిరోధక టీకాలు ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోనే లభిస్తాయని తెలియజేశారు. ఐదు శాతం వ్యాధి నిరోధక టీకాలు ప్రైవేటు ఆసుపత్రులలో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారం తినిపిస్తూ, తల్లి పరిశుభ్రమైన వాతావరణంలో ఉంటూ, చిన్నారులకు పరిశుభ్రమైన వాతావరణంలో ఉండే విధంగా అలవాటు చేస్తూ, చిన్నారుల ఆరోగ్యం విషయంలో ప్రతి తల్లి ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు వహించి, తల్లులు శిశువులు ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు. నగరంలోని ముషీరాబాద్ గాంధీ నగర్ లోని నర్మదా ఆసుపత్రిలో డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మౌనిక చిన్నారులకు ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా సాయినాథ్ డయాగ్నొస్టిక్ లో సైతం చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.

# సామాజిక అంశాలపై ప్రాజెక్ట్ ల ప్రదర్శన

### మొదటి బహుమతి సాధించిన చార్మినార్ బాయ్స్ విద్యార్థులు



**చార్మినార్, మార్చి 17 (నిఘా న్యూస్):** సిఓవిఏ సంస్థ, తెలంగాణ ప్రభుత్వం విద్య విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన సామాజిక అంశాలపై ప్రాజెక్టుల ప్రదర్శనలో తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల చార్మినార్ బాయ్స్ 1 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో మొదటి బహుమతితో పాటు ఇతర బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా సిఓవిఏ సంస్థ వారు పాఠశాల ప్రిన్సిపల్ కవిత సముద్రాల, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు రంజిత్ కుమార్, ఆర్ట్స్ ఉపాధ్యాయుడు నాగరాజు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తేజ పరిచినందుకు అభినందించారు. అలాగే గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కవిత సముద్రాల, రంజిత్ కుమార్ మాట్లాడుతూ మొదటగా గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులలో సామాజిక బాధ్యతలు, సమాజంలో జరుగుతున్న సమస్యలను ఎలా పరిష్కరించాలో, వాటి పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవచ్చని అన్నారు. అలాగే విద్యార్థుల ప్రవర్తనలో మార్పు తీసుకు రావచ్చని అన్నారు.

# క్రీడలు ఫిజికల్ ఫిట్నెస్ కు దోహద పడుతాయి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా






**చుంచుపల్లి, మార్చి 17 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు చాలెంజర్స్ కప్ 2024 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దౌరుద్యానికి మనిషిని ఒత్తిడి తగ్గించడానికి దోహద పడతాయని విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరం మనిషి వచ్చా వ్యక్తిత్వ వికాసాన్ని పెంచే క్రీడల పట్ల సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడిపించే వారి ఆలోచన విధానం మార్చడానికి క్రీడలు దోహద పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తోటరాజు ఏఐటిసి సెంట్రల్ కార్యదర్శి వీరస్వామి, 5 షాఫ్ట్ సెక్రటరీ ఉమయన్, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చేకూరి వెంకట్,రాకేష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం




**తాండూరు, మార్చి 18 (నిఘా న్యూస్):** పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటూనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అంగన్వాడీ టీచర్ వినోద వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని ఇందర్ చెడ్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ వినోద ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారం విలువలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే పోషణ అభియాన్ లో భాగంగా పోషణ మాసంను అనుసరించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి ఆయా గంగమ్మ, చిన్నారులు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**సిద్దిపేట, మార్చి 17 (నిఘా న్యూస్):** కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలుపుల రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కురుమ మహిళా దినోత్సవం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులతో కలిసి కాకుండా మెజారిటీ జనాభా ఉన్న కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వామి, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య, నాయకులు జిందం రాజమల్లయ్య, కంతుల రమేష్, ఉద్యోగ సంఘం నాయకులు కంతుల లక్ష్మణ్, వెంకట్, కంతుల రాములు, కోరే రాములు ఆలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన నర్సప్పగూడ కొడిచర్ల ఎంపిటిసిలు



**షాద్ నగర్, మార్చ్ 17 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు పెరిగాయి. తాజాగా నియోజక వర్గంలోని కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నర్సప్పగూడ ఎంపీటీసీ కలమ్మ, ఆమె తనయుడు యాదగిరి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానించారు. పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గెలుపు కోసం తరలివస్తున్న ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందడం ఖాయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పార్టీపై నమ్మకంతో వస్తున్న వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు.



**నల్లకుంట నర్సింహా బస్తీలో బిజెపి నాయకుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సంత్ శిరోమణి రవి దాస్ మహారాజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఆ పార్టీ నాయకులు.**

*-నల్లకుంట, మార్చి 17 (నిఘా న్యూస్):*




చిలుకానగర్ కార్పొరేటర్ జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మెంబెర్ బన్నాల గీత అధ్వర్యంలో విహార యాత్రలకు వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ చిలుకా నగర్ డివిజన్ మహిళా నాయకులు.

*-చిలుకా నగర్, మార్చి 17 (నిఘా న్యూస్):*

## మున్నూరు కాపు సత్యనారాయణ మృతి

### నివాళులు అర్పించిన సంఘం నేతలు



**కారేపల్లి, మార్చి 17 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం ఎర్రబోడుకు చెందిన మున్నూరుకాపు నాయకులు అడప సత్యనారాయణ(65) శనివారం రాత్రి మృతి చెందారు. కొంత కాలంగ అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు, సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కాటేపల్లి నవీన్ బీఆర్ఎస్ నాయకులు అడప పుల్లారావు కడియాల రాజు, కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, కడియాల సుధాకర్ సందర్శించి నివాళ్లు అర్పించారు. అడప సత్యనారాయణ గ్రామంలో అక్షరాస్యత పెంచటానికి రాత్రి బడులు నిర్వహించారు. గ్రామాభివృద్ధి అయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు గమిడి నర్సింహారావు, పొట్లకాయల సత్యనారాయణ, అడపా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామంలో నృత్య ప్రదర్శన



**ఉప్పల్, మార్చి 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మంజీరా అకాడమీ అఫ్ కూచిపూడి డాన్స్ గురువులు రేణుక ప్రభాకర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కృష్ణ జనన శబ్దం, నమశ్శివాయతే, ఆనంద నర్తన గణపతిమ్, అన్నమాచార్య కీర్తనలు, సరస్వతి కీర్తన, మోదమున, కంజదళయాదాక్షి, అయిగిరి నందిని, కొలువైఉన్నడే మొదలైన కీర్తనలను కుమారి శ్రీ ప్రణతి కుమారి దేవిక రాజు, కుమారి కౌముది, కుమారి రూప రవళి కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ



**మేడ్చల్, మార్చి 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతమ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం దళితుల అభ్యున్నతికై కృషి చేసిన నాగరి ప్రీతమ్ కు చైర్మన్ పదవి రావడం యావత్ దళిత కాంగ్రెస్ నాయకులకు సంతోషకరమైన పరిణామం అని అలాగే కార్పొరేషన్ ద్వారా దళిత వర్గాలను ప్రగతి పథంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలొ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ ,జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత శ్రీనివాస్ మల్లేష్ వెంకటేష్ నర్సింగ్ రావు నాగేందర్ రామలింగం బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండు తలల పాము హతం



**పోలవరం, మార్చి 17 (నిఘా న్యూస్):** స్థానిక తహశీల్దారు కార్యాలయానికి వెళ్ళే మార్గంలో స్టేట్ బ్యాంకు సమీపంలో పంటపొలాల నుండి రోడ్డు దాటుతున్న రెండు తలల పామును ఆ మార్గాన వెళుతున్న గ్రామస్థులు ఇటుకలతో కొట్టి చంపి అక్కడే వదిలివేశారు. ఈ విషయంపై అటవీక్షేత్రాధికారి ఎన్ దావీదు రాజు మాట్లాడుతూ అరుదైన రెండు తలల పాముగా పిలవబడే రెడ్ శాండ్ బోవా విషరహిత పాము అని అది ప్రమాదకారి కాదని అన్నారు. ప్రజలు అవగాహన లేక అరుదైన సర్ప జాతులను కొట్టి చంపుతున్నారని, అరుదైన వన్యప్రాణి సంరక్షణ అందరి భాధ్యత అని అన్నారు. పాములను, వన్యప్రాణులను చంపడం వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం నేరమని నివాసాల పరిసర ప్రాంతాలలో పాములు కనిపిం చినప్పుడు అటవీశాఖ అధికారులకు సమాచారమిస్తే వాటిని తమ వద్ద ఉన్న నూతన పరికరాల ద్వారా ఎలాంటి అపాయం, అసౌకర్యం లేకుండా పట్టి అడవుల్లో వదులుతామని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 11 న పోలవరం బిసి కాలనీలో ఇదే జాతి రెడ్ శాండ్ బోవా కనిపిస్తే పట్టుకుని అడవిలో వదలడం జరిగిందన్నారు.

# మత్స్య శాఖలో... నామినేటెడ్ చైర్మన్ల నియామకాలు రద్దు చేయాలి



**సంగారెడ్డి, మార్చ్ 17 (నిఘా న్యూస్):** ఇటీవల రాష్ట్రంలో వో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మత్స్యకారులకు కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గున్నాల నర్సింలు అన్నారు. మత్స్యసహకార సంఘాలకు చైర్మన్ల నామినేటేడ్ పద్ధతి చేర్మెన్లను నియమించటం సరైయి%శీ%ది కాదని తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్య సహకార సంఘం నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. 33 జిల్లా సహకార సంఘలకు ఎన్నికలు జరుపాలనీ డిమాండ్ చేశారు. నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామిక స్ఫూర్తికి, సహకార వ్యవస్థ నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నాటి నుంచి గడచిన పది సంవత్సరాలుగా రాష్ట్రంలో మత్స్య సహకార సంఘాల వ్యవస్థను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. అదే సాంప్రదాయాన్ని, పద్ధతులను కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయడం సరి కాదని అన్నారు. ప్రజాసస్వామిక పద్ధతిలో సహకార చట్టాల ప్రకారం 33 జిల్లాలలో ఎన్నికలు నిర్వహించి మత్స్యశాఖ కార్పొరేషన్ పాలక మండలిని నియమించాల్సి ఉందనీ అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఇప్పటికే అడహాక్ (తాత్కాలిక) కమిటీలను ఎంపిక చేకోన్నరని తెలిపారు. జిల్లా సహకార సంఘాల నమోదు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. కొన్ని జిల్లాలలో సహకార సంఘాలకు ఎన్నికలు పూర్తిస్థాయి జరిగియన్నారు. మిగిత జిల్లాల్లో అన్నింటికీ పూర్తిస్థాయి కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్రస్థాయి పాలక మండలిని నియమించవలసి ఉందని అన్నారు. మళ్లీ నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్ ను నియమించడం చట్ట విరుద్ధమనన్నారు. వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని, నామినేటెడ్ చైర్మన్‌ను నియమించే పద్ధతికి స్వస్తి పలుకాలని పేర్కొన్నారు. ప్రజాస్వామికంగా అన్ని జిల్లాలకు జిల్లా సహకార సంఘాల ఎన్నికలను పూర్తిచేసి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల పూర్తిస్థాయి పాలక మండలిని ఎంపిక చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యశాఖ సంఘాలకు సంబంధించి 6300 సొసైటీలు ఉండగా ముదిరాజులకు చెందిన సంఘాలు అధికంగా 4500, గూల్ల, బెస్త,గంగపుత్ర వారికి సంబంధించినవి 1200 సొసైటీలు మాత్రమే ఉన్నాయన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఇతర కులాలకు చెందినవి 600 ఉన్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాలల్లో 25 జిల్లాలలో ముదిరాజ్ కులాలకు చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు ఎన్నికై ఉన్నారన్నారు. బెస్త, గంగపుత్ర, గుళ్ళ, ఇతర కులాలకు చెందిన వారు ఎనిమిది జిల్లాల్లో 8 ఉన్నారని తెలిపారు. వారని విస్మరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్కువ సంఖ్యలో ఉన్న బెస్త కులానికి చెందిన మత్స్య శాఖలో ఎలాంటి సభ్యత్వం లేని వ్యక్తి మెట్టు సాయికుమార్ ను మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఆ ఛైర్మె నియామక ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కు మత్స్య శాఖలో సభ్యత్వం కలిగి ఉన్నవారినే మత్స్యశాఖ చైర్మన్లుగా నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్స్ తెనుగు రమేష్ ముదిరాజ్ జెం.నాగరాజు ముదిరాజ్ చపల హనుమంతు నీరుడి ఆగమయ్య గ్యారాల శ్రీనివాస్ లక్ష్మణ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


## దాహం తీరుస్తున్న జమ్ జమ్ చలి వేంద్రం

### తాగునీరు మజ్జిగ అందిస్తున్న ఎంఎస్ కె బాబు



**నాగార్జున సాగర్, మార్చి 17 (నిఘా న్యూస్):** ఎండల్లో తిరిగి బేజారువుతున్నా ప్రజలకు, దవాఖానకు వచ్చే రోగుల దాహార్తిని తీరుస్తున్న జమ్ జమ్ చలివేంద్రం. నాగార్జునసాగర్ హిల్ కాలనిలోని కమలా నెహ్రూ దవాఖాన వద్ద హిల్ కాలానికి చెందిన ఒక ముస్లిం కుటుంబ సభ్యులు కులమతాలకు అతీతంగా ఎం.ఎస్.కె బాబు, ఫ్యామిలీ ఆధ్వర్యంలో జమ్ జమ్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తు ఉపశమనం కల్గిస్తూన్నారు. అదేవిదంగా రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతిరోజు మజ్జిగను అందిస్తున్నారు నిర్వాహకులు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా నిత్యం వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామని, నందికొండ ప్రజలకే కాకుండా దవాఖానకు వచ్చే రోగులకు మజ్జిగ మంచి నీటిని అందిస్తున్నామని అన్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చల్లటి నీటి వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతా స్థితిలో ఉండేలా, వడ దెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల స్థానికుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కె బాబు, ఫ్యామిలీ సభ్యులు జబ్బర్,రియాజుద్దీన్,సైదా సాహెబ్, రెహమాన్ షరీఫ్,స్థానికులు తదితరులున్నారు.

## పెద్ద రామాపురంలో టిడిపి ఇంటింటి ప్రచారం



**చంద్రగిరి, మార్చి 17 (నిఘా న్యూస్):** పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీలోని పెద్దరామాపురం, ఎస్టీ కాలనీ గాదేవారి ఇండ్లు ఇప్పకాల్వ, చిగరపల్లి, వెంకటరామాపురం, హరిజనవాడ, శాఖమూరివారి ఇల్లు,యల్లంపల్లి, యనమలవారిపల్లి, హరిజనవాడ లలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సోదరి జె.ధనలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి తెలుగు యువత అధ్యక్షుడు కనుమూరి సురేష్ చౌదరి మాట్లాడుతూ రేపటి సూర్యోదయం ఎంత వాస్తవమో చంద్రగిరిలో పులివర్తి నాని విజయం కూడా అంతే తథ్యమని అన్నారు. గత 20 రోజులుగా కాల మండలంలో నాని సోదరి ధనలక్ష్మి16 పంచాయతీల్లో టిడిపి ఇంటింటికి ప్రచారం పూర్తి చేసుకుని పెద్దరామాపురం పంచాయతీలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏ ఇంటికి వెళ్లిన మహిళలు యువత సాగర స్వాగతం పలికి హారతులు ఇస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో పులివర్తి నాని విజయం సాధిస్తారని పేర్కొన్నారు. భావితరాల భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో పులివర్తి నానికి ఓటు వేసి టిడిపి పార్టీని ఆదరించాలని అన్నారు. భారతదేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుంటే ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని,అదేవిధంగా చంద్రగిరిలో చంద్రగిరి ఎమ్మెల్యే రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి



**పెబ్బేరు, మార్చి 17 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి నూతనంగా ప్రారంభించిన శ్రీ లక్ష్మి నరసింహ్మ ఎలక్ట్రానిక్ హెూంనీడ్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం శక్తితో ప్రతి వ్యక్తి ఎదగాలని, నూతన వరవడికి శ్రీకారం చూడుతూ వ్యాపార రంగంలో రాణించాలని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సర్వేష్, జిల్లా బిసి సెల్ నాయకులు రాములు యాదవ్,కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ రాములు, నాయకులు వినయ్,టౌన్ యూత్ అధ్యక్షులు సాయిగౌడ్,శివ సాయి,రామన్ గౌడ్,సీనియర్ నాయకులు చిట్టీ బాబు,సోషల్ మీడియా ఇంచార్జి రమేష్,శివ,రాజగౌడ్,బొట్టు శ్రీను,సతీష్ మన్యం,బొజ్జమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ కు 112వ జ్ఞానమాల

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్



**కీసర, మార్చి 17 (నిఘా న్యూస్):** అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు జ్ఞానానికి ప్రతీకగా 112వ వారం జ్ఞానమల కార్యక్రమాన్ని కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. 112వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్ హాజరై అంబేద్కర్ కు జ్ఞాన మాల సమర్పించారు. అనంతరం అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనంలో పడ్డ కష్టాలను గుర్తు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనుడు, విద్య ద్వారానే జ్ఞానాన్ని పొందగలమని, రాజ్యాంగం రాసిన అంబెద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడని కొనియాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శులు మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు ఐలయ్య, నల్లా వెంకట్ రెడ్డి బలనర్సింహ పాండు, సత్యనారాయణ, చినింగిని బాలరాజు, శీలం మల్లేష్, లింగం ముదిరాజ్, రవిచారి, సాయి చారి,మండల నాయకులు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి కవాడిపల్లి గ్రామంలో కవాడిపల్లి గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి వారి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

*-అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 17 (నిఘా న్యూస్):*

## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ను అభినందించిన నేతలు



**హైదరాబాద్, మార్చి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌గా నాగరిగారి ప్రీతమ్ ను నియమించిన సందర్భంగా, వారిని ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంకిచ్చెర్లలోని తన నివాసంలో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఛైర్మన్ పత్తి కుమార్, వైస్ ఛైర్మన్ మదన్ మోహన్, కన్వీనర్ ముకేందర్, కూకట్ పల్లి నియోజకవర్గం ఏ-బ్లాక్ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్త్యాల మహిపాల్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించారు.

## వినికిడి లోపగ్రస్తుల ఉచిత వైద్య శిబిరం

### ఫిజియోథెరపిస్ట్ డా.సి.నరేష్



**తాండూరు, మార్చి 17 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని శాంతినగర్ లోని హరిహరన్ క్లినిక్ లో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సి.నరేష్ ఆధ్వర్యంలో వినికిడి లోపగ్రస్తులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆడియో లాజిస్ట్ స్పీచ్ పథలాజిస్ట్ ప్రముఖ డాక్టర్ రమ్య రెడ్డి వెల్లడించారు. ఆడియో లాజిస్ట్ ప్రముఖ డాక్టర్ రమ్య రెడ్డి వినికిడి లోపగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, తగు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఆధునికమైన వినికిడి యంత్ర పరికరాలు అందించారు.

## చేవెళ్ళ ఎంపిగా కార్తీక్ రెడ్డికి అవకాశం ఇవ్వాలి



**పహాడ్ షరీఫ్, మార్చి 17 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ తరపున చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి సీఎం కేసీఆర్ అవకాశం ఇచ్చి టికెట్ ఇవ్వాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామీద్ అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కావడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అసెంబ్లి నియోజకవరా లన్నింటిలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి గట్టిపట్టు ఉన్నదన్నారు. ఆయన తండ్రి స్వర్గీయ ఇంద్రా రెడ్డి పేరు ప్రఖ్యాతలు. ఎమ్మెల్యే సబితా రెడ్డి మంచితనం కార్తీక్ రెడ్డికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. వారి కష్టసుఖాల్లో పాలు పంచుకునే మంచి మనసున్న నాయకుడు కార్తీక్ రెడ్డి ఆయనకు చేవెళ్ల ఎంపీగా అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. చేవెళ్ల గడ్డపైన బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు.

# మహావీరుల స్ఫూర్తితో బిసిల వాటా సాధిద్దాం

### దేవరుప్పల చేరుకున్న బిసి మహాయాత్ర

### ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకుల పిలుపు

**దేవరుప్పుల, మార్చి 17 (నిఘా న్యూస్):** దేవరుప్పుల పీడిత ప్రజల విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేసిన నల్ల నర్సింహులు, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి, మారోజు వీరన్న లాంటి మహావీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, వైస్ ఛైర్మన్లు పటేల్ వనజక్క, వెలుగు వనితక్క, హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, తెలంగాణ బిసి.సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ లు పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా కోసం ఈ నెల ఒకటిన మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి వీరుడు పండుగ సాయన్న గ్రామంలో ప్రారంభమైన బిసి మహాయాత్ర 17వ రోజు 320 కిలో మీటర్లు పూర్తి చేసుకొని ఆదివారం జనగామ జిల్లా దేవురుప్పుల మండలం కడవెండి కి చేరుకున్న సందర్భంగా దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహులు, స్థూపాల దగ్గర నివాళులు అర్పించి మాట్లాడారు. ఆనాటి నిరంకుశ పాలనకు ఎదురుంచి పోరాడిన ధీరులు నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య ల స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధన కోసం జరిగే పోరులో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20న రగునాధపల్లి మండలం సర్దార్ సర్వాయి పాపన్న స్వస్థలం ఖిలాశాపురంలో సాయంత్రం జరుగు ముగింపు పాదయాత్రకు వేలాదిగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలే నుండి కాన్షీరాం వరకు




ఎంతోమంది మహనీయులు బిసిల కోసం పోరాడారని, కాకాకలెల్కర్ కమీషన్, మండల్ కమీషన్ లాంటివి ఎన్నో నివేదికలు, సిపారులు వచ్చినా అవి అమలుకు నోచుకోక బిసి లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పాదయాత్రకు గ్రామ గ్రామాన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, వీరుల కన్న కడవెండి ప్రజల స్ఫూర్తితో భారతదేశంలోని బి.సి లను ఐక్యం చేసి చట్టసభల్లో బి.సి వాటా, మహిళ బిల్లులో బి.సి కోటా సాధిస్తామని అన్నారు. దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో పాల్గొని త్యాగాలు చేసిన బిసి లు నేడు బి సి విముక్తి కోసం జరిగే పోరులో ముందుండాలని పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి పోరాడిన వీరుడు నల్ల నరసింహులు కూతురు నల్ల అరుణ, దొడ్డి కొమురయ్య వారసుడు దొడ్డి బిక్షపతి లు పాదయాత్రకు సంఘీ భావంగా మాట్లాడారు. మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అండగా ఉంటామని అన్నారు. పాదయాత్రకు సంఘీభావం తెలుపడానికి వరంగల్ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, ఉద్యమ నాయకులు సోమ రామమూర్తి, సూరం నిరంజన్, గోధుమలు కుమారస్వామి, సామాజిక సేవకురాలు దిడ్డి ధనలక్ష్మి, హైదరాబాద్ నుండి వచ్చిన తిప్పని ముకుంద, నాగమణి సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో బాగమైనారు. తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరగాని క్రాంతి గౌడ్ పాదయాత్రికులను శాలువాలతో సత్కరించారు. ఈ పాదయాత్ర బృందంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ ఛైర్మన్ ఏటిగడ్డ అరుణ పటేల్ నాయకులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, పర్వత సతీష్, చాపర్తి కుమార్ గాడ్గే, సూరారపు రమాదేవి కొంగర నరహరి, సుజాత, మొగిలి బాలస్వామి, గడిపె విమల, ఎర్రమల్ల శ్రీనివాస్, బత్తుల రామనర్సయ్య, విశ్వపతి, పెంట అజయ్ పటేల్, కుంట విజయ్ కుమార్, అనంతుల రాంప్రసాద్, దుబ్బకోటి ఆంజనేయులు, సింగారపు అరుణ, చెన్న శ్రావణ్ కుమార్, బొల్లికొండ సుదర్శన్ గౌడ్, ఆది సంజీవ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడవెండి మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు యాదవ్, తాటిపెల్లి మహేష్, కాశబోయిన నగేష్, బెల్లి సోమయ్య, పంతం సోమయ్య, పెద్ది సత్యనారాయణ, కాశబోయిన మల్లేష్, నల్ల వీరస్వామి, పెద్ది శ్రీనివాస్,అసనాల మల్లాజీ,పైండ్ల బాల్ నర్సు, పైండ్ల రవి, వరికెల రతన్, బత్తుల సత్తయ్య, మామిడాల మదార్, కామునిపెల్లి నరసింహాచారి, ఆవుల రాములు, మైనాల చంద్రయ్య, మారుసాని కొండయ్య, బనారి మైసరావు, రేషపల్లి కృష్ణమూర్తి, పైండ్ల వెంకటరమణ, ధరగాని మైసరావు, ఇంగె నరసయ్య, కాశబోయిన కేశయ్య, కందుల నర్సయ్య, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



రంగారెడ్డి జిల్లా చిన్న గోల్కొండ లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆత్మీయ సమ్మేళనం, భవిష్యత్ కార్యాచరణ సభలో మహేశ్వరం నియోజవర్గం నాయకులు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, లక్ష్మీ ఆనంద్, ప్రతిభ, శ్రీనివాస్, వేలాదిమంది ఆర్ఎస్పీ అభిమానులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, మార్చి 17 (నిఘా న్యూస్):*

## దేవరుప్పలలో కాంగ్రెస్ కు నేతకు నివాళులు



**దేవరుప్పుల, మార్చి 17 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పులిపంపుల నరేష్ తండ్రి చెన్నయ్య మృతి చెందారు. ఆదివారం నరేష్ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి పాండు, కృష్ణ, ఓడపెల్లి రవీందర్, సైదులు రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య, ఓడపెల్లి కొమురయ్య చింత నిఖిల్, కొంగరి ఉమేశ్, చింత వెంకన్న చింత ఉపేందర్ చింత శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రిషి స్కూల్ వార్షికోత్సవం

### ఆసియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ప్రణయ్ రాజ్ కు సన్మానం




**ఉప్పల్, మార్చి 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్వరూప నగర్ లోగల రిషి స్కూల్ వార్షికత్సవంలో ఆసియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన ప్రణయ్ రాజ్ కు మేమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం నకు ముఖ్య అతిథిగా హాజరైన బోడుప్పల్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు అరటికాయల భాస్కర్, లేతాకుల రఘుపతి రెడ్డిలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ గా చల్లా



**బాలాపూర్, మార్చి 17 (నిఘా న్యూస్):** పట్టణ మౌలిక సదుపాయాలు, ఆర్థిక సంస్థ ఛైర్మన్ గా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆయన నివాసంలో కాంగ్రెస్ శ్రేణులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత రెడ్డి కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కర్మన్ ఘాట్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మురళి గౌడ్, విజయ్, పరశురాం గాజుల ఆనంద్, మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ గల్లా శ్రీకాంత్ రాజ్ కుమార్ ముదిరాజ్, విష్ణు, కడల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమర్ అలీషా ట్రస్టు... కొండరెడ్లకు ఉచిత వైద్య సేవలు




**పోలవరం, మార్చి 17 (నిఘా న్యూస్):** పోలవరం మండలం గెడ్డపల్లి ఏజన్సీ గ్రామంలో ఆదివారం ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం వైద్యులు గోలి రామారావు వైద్య బృందం కొండరెడ్లకు ఉచిత వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి రామారావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 117 మెడికల్ క్యాంపులు నిర్వహించామని, ఈ క్యాంపులో వెయ్యిమంది రోగులకు ఉచిత వైద్య సేవలందించి నట్లు తెలిపారు. ఉచిత రక్త పరిక్షలు, ఈసిజి లు నిర్వహించి, మలేరియా, మధుమేహం ఇతర రోగాలకు లక్ష రూపాయల విలువ చేసే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కొండరెడ్లు వారి జీవన ఆహార శైలి వల్లనే ఎదురయ్యే వేరియంట్లను ఎదుర్కొంటున్నారన్నారు. గైనకాలజిస్ట్ పద్మావతి, వైద్యులు పివిఎస్ఎన్ రాజు, సర్పంచ్ సూంద్రు శారద, వీ రాము, ఎవి రాజు, ఎస్ కె నయీం, ఎస్ కె ఇస్మాయిల్, తేజ, నవీన్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేశ్వర స్వామి కళ్యాణం



**కోరుకొండ, మార్చి 17 (నిఘా న్యూస్):** శ్రీరంగపట్నం గ్రామం అంటే కళాకారులకు ప్రసిద్ధి చెందిందని కళాకారుల సంక్షేమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం నందు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలలో భాగంగా నిర్వహించిన రథోత్సవం కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు జక్కంపూడి విజయలక్ష్మికి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తమాన కాలాన్ని ప్రజలకు వివరించి కాల జ్ఞానాన్ని బోధించిన వీరబ్రహ్మేంద్ర స్వామి వారన్నారు. సుమారు 100 సంవత్సరాల కాలం నాటి నుండి శ్రీ రంగ పట్నం గ్రామంలో ప్రతి ఏడాది శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవాలను కన్నుల పండువగా, రమణీయంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. కళ్యాణ మహెూత్సవాలు శివరాత్రి నుండి ప్రారంభమయ్యాయని ఆఖరు రోజున స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించు కోవడం జరుగు తుందన్నారు. స్వామివారి కృపా కటాక్షాలతో అందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి అప్పలస్వామి,వివిఎల్బీ శివ మద్దాల దుర్గారావు,ఆలయ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు వైసిపి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోరుకొండ, మార్చి 17 (నిఘా న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఆదివారం కోరుకొండ గ్రామంలో గడపగడపకు మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో సంబంధిత నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ఎటువంటి వివక్షకు,అవినీతికి తావు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడం జరిగింద న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల పేద ప్రజలందరూ గొప్ప అభిమానాన్ని చూపుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజక వర్గాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు అందరూ పని చేస్తున్నారన్నారు. రాజానగరం నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాలలో సంక్షేమాన్ని,అభివృద్ధిని,ప్రజలకు అందించామని,అనేక మందికి వైద్య సేవలతో పాటు,వ్యవసాయ రంగానికి పెద్ద పీఠం వేయడం జరిగిందని, అర్హత ఉన్న వారందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో గెలుపు మాత్రమే లక్ష్యంగా కాకుండా భారీ మెజారిటీతో గెలిచే విధంగా అడుగులు వేస్తున్నామని, రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 45 వేల ఓట్ల మెజారిటీతో గెలవ బోతున్నామన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం



**మేడిపల్లి, మార్చి 17 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ ఇంచార్జ్ సిగురు రేణుక తన సొంత నిధులతో 15వ డివిజన్ మహిళల కోసము ఆదివారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బిఎం సి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి సామజిక సేవ కార్యక్రమం చేపట్టినందుకు సిగురు రేణుకను అభినందించారు. ఇలాంటి అనేక సామజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ప్రేమానురాగాలను పొందాలని కోరారు. సిగురు రేణుక మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డివిజన్లోని వివిధ కాలనీలలో ఇప్పటికే అనేక అభివృద్ధి, సామజిక కార్యక్రమాలు తన సొంత నిధులతో చేపట్టినట్లు తెలియజేసారు. కాలనీల అభివృద్ధితో పాటు, మహిళలు స్వయం శక్తితో ఎదగాలనే ఆలోచనతో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసక్తి గల మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సుమారు రెండు వందల మంది మహిళలు పాల్గొనటంతో పాటు శిక్షణ పొందాలనుకున్న మహిళలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి నగర్ అధ్యక్షుడు అంజయ్య, 15వ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆరోగ్య మేరీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తల్క శత్రుఘ్న కందగట్ల మహేష్, కాలూరి చందర్, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, శంకర్, శ్రీరామ్, ఎస్.కె పాషా, చంద్రారెడ్డి రజనీకాంత్ రమేష్, నరేష్, ఎం.వెంకట్ నర్సు, పాండుగౌడ్, రాజేందర్ లక్ష్మయ్య నేత, వెంకటేష్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, సతీష్, పాండు యాదవ్, మహేష్, రామ్ శెట్టి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో బోర్ వెల్ పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేరేడ్మెట్, మార్చి 16 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జలశక్తి మంత్రిత్వ శాఖ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోర్వెల్ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పాల్గొని బోర్వెల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ బండి రాజు, అధ్యాపకులు శ్రీనివాసులు, మల్కాజ్గిరి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది




**పోలవరం, మార్చి 17 (నిఘా న్యూస్):** 16 వ తేదీ నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలవరం మండలంలో బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను. జెండాలను, బోర్డులను ఆదివారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. తొలగించిన బోర్డులు, జెండాలు, ఫ్లెక్సీలను పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో అన్ని పంచాయతీలలో వివిధ రాజకీయ పార్టీల బోర్డులు, జెండాలు, ఫ్లెక్సీలను తొలగించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా వివిధ పార్టీల జెండాలు, బోర్డులు, ఫ్లెక్సీలు ఉంటే ఆయా పార్టీల ప్రతినిధులు వాటిని స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు.ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు.

## కాలి బూడిద అవుతున్న హరితహారం మొక్కలు



**నారాయణపేట, మార్చి 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భారీగా ప్రతి గ్రామాలలో ప్రధాన రహదారి పక్కన హరితహారం మొక్కలు నాటారు. నారాయణపేట నుండి మక్తల్ కు వెళ్లే రోడ్డుకు ఇరువైపున హరితహారం మొక్కలు ఎండకు బూడిద అవుతున్నా పట్టించుకునే కరువయ్యారు. సంబంధించిన అధికారి తమ కుర్చీ విడిచి గ్రామాలలో నిఘా పెట్టవలసిన ఉన్నప్పటికీ మండల అధికారి నిర్లక్ష్యం వల్లనే హరితహారం కొన్నిచోట్ల నీళ్లు అందక మొక్కలు చనిపోతున్నాయి. కొన్నిచోట్ల మొక్కలు బూడిద అవుతున్నాయి. మండల అధికారి కండ్లు తెరిచి చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# మంగపేట ప్రజల గాధ.. పట్టించుకునే నాధుడే లేడా...

**గంగాధర, మార్చి 17 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగపేట గ్రామ ప్రజల బాధ ముందు నుయ్యి వెనుక గొయ్యిల అగమ్య గోచరంగా మారింది. వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలంలోని మంగపేట గ్రామ ప్రజలకు గత 20 ఏళ్ల నుండి ముంపు బాధితులుగా ప్రభుత్వంతో పోరాడుతూనే ఉన్నారు. దానితో పాటు అదే మండలంలోని నారాయణపూర్ చర్లపల్లి గ్రామస్తులు కూడా నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులు గానే మిగిలిపోయారు. ఆనాడు 1994 సంవత్సరంలో భారత దేశ ప్రధాని పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా. వరద



కాలువలు తవ్వకాలు ప్రారంభించారు. అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలంలో మూడు గ్రామాలకు అనుసంధాన మైనటువంటి నారాయణపూర్ చర్లపల్లి మంగపేట చెరువులు కలిసి ఉండటంతో రిజర్వాయర్ గా మార్చాలని ఉద్దేశంతో 1999లో శంకుస్థాపన చేసి త్రాగునీటి అవసర నిమిత్తం ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగింది. నారాయణపూర్ రిజర్వాయర్ చేపట్టడం వల్ల కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం ఆరు మండలాలతో పాటు వేములవాడ కొడిమ్యాల పూడూరు నల్గొండ సూరారం ఇతరత్రా మండలాలకు త్రాగునీటితోపాటు వ్యవసాయానికి కూడా ఉపయోగపడు తుందని ఉద్దేశంతో రిజర్వాయర్ చేయాలని శిలాఫలకం వేసి ప్రారంభం చేపట్టారు. ఆనాటి కాలంలో వ్యవసాయ రైతుల కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నారాయణపూర్ రిజర్వాయర్ చేయాలని రామడుగు మండల కేంద్రంలో 15 రోజుల్లో రిలే నిరాహార దీక్ష చేపట్టి ఆమరణ నిరాహార దీక్ష కూడా చేయడం జరిగింది. కాగా పాలక యంత్రాంగం ప్రభుత్వాలు మారడం వీటన్నిటికీ తోడుగా రైతులకు ఎనలేని కష్టాలు ఎదుర్కోవడం సాగునీరు పంట పొలాలకు అందకపోగా ఎంతో మంది రైతులు అప్పుడు ఆత్మహత్యలు చేసుకున్న రోజులు కూడా ఉండేది. ఇదంతా ఒకవైపు ఉంటే నారాయణపూర్ రిజర్వాయర్ చేపట్టడం వల్ల రిజర్వాయర్కు ఆనుకొని ఉన్నటువంటి మంగపేట చర్లపల్లి నారాయణపూర్ గ్రామాల ఇండ్లు రిజర్వాయర్లో ముంపుకు గురవుతూ కొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు కూడా ఆ ముంపు బాధితులు తమకు పునర్నివాసం కల్పించాలంటూ ప్రతి ఏర్పడ్డ ప్రభుత్వానికి వినతి పత్రాలు తమ గోడు వెళ్ళబోసుకోవడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**మల్కాజ్గిరి, మార్చి 17 (నిఘా న్యూస్):** సోమవారం నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. తద్వారా వారి మంచి భవిష్యత్తుకు ఇదే పునాది లాంటిదని, పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

### మల్లారెడ్డిపేట గ్రామంలో సంఘటన



**గంభీరావుపేట, మార్చి 17 (నిఘా జిన్యూస్):** జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్లారెడ్డిపేట గ్రామం లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కదేల దేవయ్య (46)అనే వ్యక్తికి సిద్దిపేట శివారులో ఉన్న ప్లాటు రోడ్డు విస్తరణలో భాగంగా ఉన్న ప్లాట్ మొత్తం పోతుందని భయంతో ఆర్థిక ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ మనోవేదనకు గురై జీవితం పై విరక్తి చెంది ఆదివారం రోజున 11 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బిల్డింగు పైకి ఎక్కి గడ్డి మందు తాగి కిందికి వచ్చి బాత్రూం దగ్గర పడిపోగా వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని మృతుని భార్య మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి రామ్ మోహన్ తెలిపారు.


## బాధితునికి మొబైల్ ఫోన్ అప్పగింత...

### గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్




**గంభీరావుపేట, మార్చి 17 (నిఘా న్యూస్):** రుబ్బిరావుపేట మండలం దోసెలగూడెం కాలనీకి చెందిన అతని మొబైల్ ఫోన్ నెల రోజుల క్రితం పోగొట్టుకోగా మొబైల్ ఫోన్ యొక్క ఐఎమ్ఈ నంబర్ను సిఇఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసి అతని మొబైల్ ఆచూకీ కనుక్కొని ఆదివారం రోజున బాధితునికి ఎస్ఐ రామ్మోహన్ అందజేశారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నచో పోలీస్ స్టేషన్కు వచ్చి ఐఎంఈ నంబర్తో ఫిర్యాదు చేయగలరని ఎస్ఐ రామ్మోహన్ పేర్కొన్నారు.

## పునః ప్రారంభించిన అంగడిని పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్



**మోత్కూరు, మార్చి 17 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణంలో ప్రతి ఆదివారం జరిగే అంగడి కోవిడ్ కారణంగా సంతను నిలిపివేశారు. కోవిడ్ అనంతరం సంతను గురువారానికి మార్చగా వినియోగంలోనికి రాలేదు. కొన్ని కారణాలతో మూత పడింది. ప్రస్తుతం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చొరవ తీసుకొని గత ఆదివారం 10న అంగడిని పునః ప్రారంభించారు. గతంలో వలే అంగడి ముందుకు సాగాలని చుట్టుపక్కల మండలాల్లో,గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నిన్న ఆదివారం జరిగిన అంగడిని మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా.గుర్రం లక్ష్మీ నర్సింహ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, డా.లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ సంతకు వచ్చే పశువులకు నీటి కోసం నీటి తొట్టిని,అంగడికి వచ్చే ప్రజల కోసం మంచినీటి సరఫరా కల్పించినట్లు తెలిపారు. రెండోవారమే పుంజుకుంటున్న అంగడి,ముందు ముందు పూర్వ వైభవంగా పుంజుకుంటదని, మోత్కూర్ పట్టణ ప్రజలు,చుట్టు పక్కన పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం



**గంభీరావుపేట, మార్చి 17 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని పెద్దమ్మ టెంపుల్ సమీపాన, విద్యుత్ స్తంభం ఒక పక్కకు ఒరిగి పడిపోయే స్థితిలో ఉంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులని స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

### సీఐ బంధం ఉపేందర్ రావు



**డోర్నకల్, మార్చి 17 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్ష జరుగుచున్న కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల లో ఉంటుందని సీఐ బంధం ఉపేంద్ర రావు అన్నారు, ఆదివారం మున్సిపల్ కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డోర్నకల్ మున్సిపల్ పరిధిలో 3 పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ హై స్కూల్, బ్రిలియంట్ హై స్కూల్,నిర్మల హై స్కూల్ లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మండలంలోని ముల్కలపల్లి హై స్కూల్, తొడేల గూడెం హై స్కూల్, ముల్కలపల్లి నీరజ హై స్కూల్, పెరుమాళ్ళ సంకీస, చిలుకోడు, జిల్లా పరిషత్ హై స్కూల్ లతో పాటు మోడల్ స్కూల్, పట్టణంలోని కస్తూర్బా పాఠశాల, మైనార్టీ గురుకులం, బ్రిలియంట్ నిర్మల జిల్లా పరిషత్ హై స్కూల్ సెయింట్ ఆగ్నెస్ డిడి స్కూల్ లా విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా ఉండకూడదని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని , విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందేగా చేరుకొని పరీక్షలు రాయాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడకూడదని పరీక్షలు సజావుగా సాగేందుకు 144 సెక్షన్ అమలతో పాటు, పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని తల్లిదండ్రులు సహకరించాలని. విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వచ్చేముందు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొని రాగలరు, ఎవరైనా నిబంధనలు అధికమిస్తే వారిపై చట్టరీత్యమైన చర్య తీసుకోబడు తుందని సిఐ ఉపేందర్ రావు తెలిపారు.

# ఈయు అధ్యక్ష, కార్యదర్శులుగా బాబు వెంకన్న

### డిప్యూటీ ప్రధాన కార్యదర్శులుగా అప్పారావు, రాఘవులు

### 36 మందితో కార్యనిర్వహణ సమితి



**ఖమ్మం, మార్చి 17 (నిఘా న్యూస్):** ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్. బాబు, ఈదురు వెంకన్న ఎన్నికయ్యారు. ఖమ్మం నగరంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభలలో చివరి రోజు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.పద్మాకర్, -అధ్యక్షులుగా ఎస్.బాబు, కార్యనిర్వహక అధ్యక్షులుగా ఎండి అహ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకట్ గౌడ్లు-ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఈదరు వెంకన్న, ఉపప్రధాన కార్యదర్శులుగా పాటి అప్పారావు,జే. రాఘవులు, ప్రచార కార్యదర్శిగా సి. శంకర్, కోశాధికారిగా జిడి ప్రసాద్ లు ఎన్నికయ్యారు. మొత్తం 36 మందితో -ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ సమితిని ఎన్నుకున్నారు.ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు బాబు, వెంకన్న లు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. ఇప్పటికే ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చర్చలు, సంప్రదింపులు జరుపుతామని పరిష్కారం కానప్పుడు పోరాటం తప్పదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింట్ మెంట్ డేట్ ప్రకటించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది డిఏలు బకాయి ఉందని వాటిని వీలైనంత త్వరలో చెల్లించాలని ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ముగిసిన మహాసభలు రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ మూడవ -రాష్ట్ర మహాసభలు ఆదివారం ముగిశాయి. రాష్ట్ర నలు మూలల నుండి ఎంప్లాయీస్ యూనియన్కు ప్రాతినిధ్యం -వహిస్తూ 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 95 డిపోలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతినిధులు పాల్గొనడం గమనార్హం. మహిళా కార్మికులు హెచ్చు సంఖ్యలో పాల్గొన్నారు. మహాసభలలో చర్చల్లోను మహిళా కార్మికులు పాల్గొని తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకు రావడంలోను, తీర్మానాల విషయంలోను ముందు వరుసలో నిలిచారు. విజయవంతంగా మహాసభలను నిర్వహించిన ఆహ్వాన సంఘానికి, ఏఐటియుసికి కార్మిక ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్కే ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**మధిర, మార్చి 17 (నిఘా న్యూస్):** సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆర్కే ఫౌండేషన్ ఎంతో పేరు ప్రతిష్టలు సాధించిందని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కే ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం స్థానిక రెడ్డి గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఆర్కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి దంపతులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. మధిర ప్రాంతంలో వృద్ధుల కోసం అనాధ శరణాలయాన్ని నిర్వహిస్తున్నారని, వారందరికీ ప్రతిరోజు భోజనం ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న, మానవసేవే మాధవసేవ అని చెప్పిన భారతరత్న మదర్ థెరిస్సా మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో అవరోధాలను ఎదుర్కొని ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని మధిరలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రీ హర్ష ఫోటో స్టూడియో అధినేత, రిపోర్టర్ లిక్కి రవీంద్ర, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు, ముప్పా రామకృష్ణ, లంకా ఫౌండేషన్ నిర్వాహకులు లంకా కొండయ్య పలువురికి సేవారత్న అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి ఎన్జీవో అసోసియేషన్ డైరెక్టర్ కొడవటి కంటి బాలరాజు ఆజాద్ ఫౌండేషన్ డైరెక్టర్ మల్లికార్జున్ కోమటిడి శ్రీనివాసరావు, సామాజిక సేవకులు బొల్లెద్దు సంధ్య, న్యాయవాది అవ్వా విజయలక్ష్మి రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో తిరుపతి జిల్లాకు పథకాలు

### క్రీడాకారులను అభినందించిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్



**తిరుపతి, మార్చి 17 (నిఘా న్యూస్):** బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో తిరుపతి జిల్లాకు రెండు బహుమతులను సాధించిన క్రీడాకారులను తిరుపతి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్లుక్రీడాకారులను అభినందించారు. ఆదివారం తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగిన క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగిన బాక్సింగ్ రాష్ట్ర పోటీలలో తిరుపతికి ఎంజీఎం హై స్కూల్ కి చెందిన వి.జోష్ణ 61కేజీ బాలికల విభాగంలో కాశ్య పథకం సాధించగా, 64 కేజీల బాలుర విభాగంలో గీతాంజలి హై స్కూల్ కి చెందిన కే.నిరంజన్ సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ తిరుపతి బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.హేమ్ కుమార్ కార్యదర్శి పి.కైలాష్,తిరుపతి డి ఎస్ డి వో సయ్యద్ అభినందనలు తెలిపారు.

## మద్దూరులో పోలీసుల కవాతు




**నారాయణపేట, మార్చ్ 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన దంగాన్పూర్, నాగిరెడ్డిపల్లి, కాజీపూర్ గ్రామాలలో ఎస్సై రామ్ లాల్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత



**కోనసీమ, మార్చ్ 17 (నిఘా న్యూస్):** అంబెద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో గంజాయి అక్రమ రవాణా సమాచారంపై డి ఎస్పీ ఆదేశాల మేరకు రావులపాలెం ఎస్ఐ ఏం. ప్రేమ్ కుమార్, ట్రైని డి.ఎస్.పి విష్ణు స్వరూప్, ఎస్ఐ దేవర జ్వాల సాగర్ పి సి పి విజయకుమార్, గంటా గోపి, పి త్రిమూర్తులు. సి హెచ్. శ్రీనివాస్ తో కలిసి రావులపాలెం మండలము ఈతకోట గ్రామం నుండి తణుకు వైపు పోవు మార్గములో వాహన తనిఖీలు చేస్తుండగా రావులపాలెం వైపునుండి ఒక మహీంద్ర వాహనంలో 202 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం: ఈటల



**కీసర, మార్చి 17 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లిలో పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు తొక్కుడుబండకు ఉన్నంత ఓపిక ఉంటుందని అన్నారు. ప్రజలకు ఏం కావాలన్నా చేసి పెడతానన్నారు. ఎవరికి ఏం ఇచ్చినా తీసుకోవాలన్నారు. ఈ నియోజకవర్గంలో డబ్బుకు ధర్మానికి మధ్య పోటీ ఉంటుందని వివరించారు. మోదీ అక్కడ, నేను ఇక్కడ ప్రజలకు అండగా ఉంటామన్నారు. ప్రశ్నించే గొంతుక అని ఓటు వేయించుకున్న రేవత్ రెడ్డి మళ్లీ ఒక్కసారి అయినా వచ్చారా ఏమన్నా పనులు చేశాడా పైగా నాకేం సంబంధం అని అడుగుతున్నారని ప్రశ్నించారు. మోదీ మొట్టమొదటి ఎన్నికల శంఖారావం మన నియోజకవర్గంలో పెట్టారు. 400 సీట్లలో మల్కాజ్గిరి కూడా ఒకటి ఉండాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, బీజేపి నాయకులు అక్కాల సురేష్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



**తెలంగాణ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నగరి ప్రీతం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శుభ సందర్భంగా ఆదివారం నాగారం మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్, తోటకూర శ్రీకాంత్,జీవన్ తదితరులు కలసి అభినందనలు తెలిపారు.**

*-నాగారం. మార్చి 17 (నిఘా న్యూస్):*

## వైసీపీలో చేరిన టిడిపి నేతలు



**కోనసీమ, మార్చ్ 17 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసి జగ్గిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన గోపాలపురం గ్రామ సర్పంచ్ సబ్బితి మోహనరావు, ఎంపీటీసీ పల్లి వెంకటేశ్వర్లు, జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సాకా జానకిరామయ్య గోపాలపురం గ్రామ సిద్ధార్థ నగర్ వాసులు, యువత పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన నేతలు



**మోత్కూరు, మార్చి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరి ప్రీతం ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో ప్రీతం నివాసంలో మర్యాదపూర్వకంగా టీపీసీసీ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.ఆయాజ్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారు ప్రశాంత్ రెడ్డి,దాసరి ప్రవీణ్,మైనారిటీ జిల్లా నాయకులు ఎండి.జావిద్, బాబర్ కాంగ్రెస్ యూత్ నాయకులు గంధ మల్ల ప్రవీణ్ తదితరులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతిభ రత్న అవార్డు అందుకున్న బాలేంల రమేష్



**అడ్డగూడూరు, మార్చ్ 17 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రనికి చెందిన సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలేంల రమేష్ మండల ప్రజలకు ఉచితంగా అందించిన అంబులెన్స్ సేవలను గుర్తించి హైదరాబాదు రవీంద్రభారతిలో గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ ప్రతిభ రత్న పురస్కార అవార్డు అందజేయడం జరిగింది.ఇలాంటి సేవలు మరెన్నో చేసి భవిష్యత్తులో ఇంకెన్నో అవార్డులు అందుకోవాలని సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలేంల రమేష్‌ను మండల ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా సుగతి ఫౌండేషన్ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ ప్రతిభ రత్న పురస్కార అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, భవిష్యత్తులో ఇంకెన్నో మంచి సేవలు చేస్తానన్నారు..

## బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



**ధర్మపురి, మార్చి 17 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తిపాక గ్రామపంచాయతీ కారోబార్ రవి,జిపి స్టాఫ్ భాస్కర్,చత్రపతి శివాజీ యువసేన యూత్ అధ్యక్షుడు మారం గణేష్ పాల్గొన్నారు.క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.కబడ్డీ ప్రథమ బహుమతి పత్తిపాక విగ్నేశ్వర యూత్ అసోసియేషన్,రెండో బహుమతి పత్తిపాక శివాజీ యూత్,వాలీబాల్ ప్రథమ బహుమతి గొల్లపల్లి చత్రపతి శివాజీ యూత్ రెండో బహుమతి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ జట్లకు పత్తిపాక గ్రామపంచాయతీ కారోబార్ రవి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేషవేణి మహేష్,ఉప్పు శీను,మహేందర్,వంశీ రెడ్డి,నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల మానవత్వం



**గౌతమ్ నగర్, మార్చ్ 17 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ ప్రాంతంలో సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న రాజు అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్మరణించిన రాజు దహన సంస్కారాల కార్యక్రమం నిమిత్తం, మానవత్వంతో పదివేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు.

# చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం



**మధిర, మార్చి 17 (నిఘా న్యూస్):** మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ కళ్యాణ మండపంకి వచ్చే రహదారిని డబల్ రోడ్డుగా నిర్మించేందుకు చైర్ పర్సన్ లతా జయాకర్ దంపతుల కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం శాశ్వత గౌరవాధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు వర్తక సంఘం అధ్యక్షులు వేముల తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా సూరి, పుల్లఖండం చంద్రశేఖర్, వనమా కిరణ్, కపిలవాయి జగన్ మోహన్ రావు, కుంచం కృష్ణారావు, పల్లపోతు ప్రసాద రావు, కోన జగదీష్, చెడే రామ కోటేశ్వరరావు, వేములపల్లి మల్లికార్జునరావు, చారుగుండ్ల నరసింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు రోలింగ్ ట్రోఫీ అందజేత



**తిరుపతి, మార్చి 17 (నిఘా న్యూస్):** టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడలు 2024 క్రికెట్ విజేతలకు టీటీడీ చరిత్రలో మొట్టమొదటి సారిగా తన సొంత నిధులతో విజేతలకు క్రికెట్ రోలింగ్ ట్రోఫీ ని అందచేసి తన క్రీడా స్ఫూర్తి ని చాటుకున్న చీర్ల కిరణ్ కి తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేశారు. టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడలు 2024 క్రికెట్ విజేత లు అయిన మస్తాన్ జట్టుకు కు మరియు క్రికెట్ రన్నర్స్ లు అయిన కోదండ జట్టుకు కు ట్రోఫీ లను టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు మరియు టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ అందజేశారు. టిటిడి ఉద్యోగుల క్రికెట్ లో విజేతలకే కాకుండా రన్నర్ జట్టుకు అలాగే బెస్ట్ బ్యాట్స్ మ్యాన్, బెస్ట్ బౌలర్ లకు కూడా ట్రోఫీ లు అందచేసిన టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ అన్నకు మా ఉద్యోగులందరి తరపున కృతజ్ఞతలు తెలిపిన ఈశ్వర్.


# మహిళలో ప్రశ్నించే తత్వం పెరగాలి



### 50 మందికి ఉమెన్ ఎంఫవర్ మెంట్ అవార్డులు

**హైదరాబాద్, మార్చి 17 (నిఘా న్యూస్):** సమాజంలో వివిధ రంగాల్లో పనిచేస్తూ, తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో ముందుకు నడుస్తూ, ఎంతోమంది నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణకు చెందిన 50 మంది మహిళలను సేవ్ ద గర్ల్స్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ సంయుక్తంగా అదివారం హరిత ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్స్2024 పేరుతో సత్కరించడం జరిగింది. మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అండ్ రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, చంచల్ గూడ జైలు సూపరింటెంటెంట్ శివకుమార్ గౌడ్, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర, సలహాదారులు కళింగకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణీ, ముందడుగు డైరెక్టర్ జయరాం మహిళమణులను అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్, వరికుప్పల గంగాధర్, కొక్కుల ప్రశాంత్, నూలి గుప్తా, హరి ప్రకాశ్, హరి, లక్ష్మీకళ, గీత తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**కారేపల్లి, మార్చి 17 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలంలో ఆదివారం జరిగిన వివిధ వివాహ వేడుకలకు హాజరైన నాయకులు, అధికారులు నూతన వధువరులను ఆశీర్వదించారు. సూర్యతండాలో చందావత్ హరిదాస్-బుజ్జి ల కుమార్తె దివ్య-వంశీకృష్ణ వివాహ వేడుకలలో ఎస్పై ఎన్.రాజారాం, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎంపీటీసీ భూక్యా పార్వతి, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి, మాజీ సర్పంచ్ దారావత్ భద్రనాయక్‌లు పాల్గని వధువరులకు శుభాకాంక్షలు తెలిపారు. జ్యోత్రాంతండాలో జరిగిన దారావత్ రమేష్-సరోజ దంపతులు చిన్నారులు రజిత, ప్రవళిక ల చెవుల కుట్టువేడుకలో హాజరైనా నాయకులు వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వినోద్, శంకర్ ,రవి, భీముడు, వీరన్న, హరికృష్ణ అమృత నాయక్, హరిదాసు, లక్ష్మణ్ , ధరావత్ నరేష్, స్వరూప, సరోజ, రవి, శోభన్, మంగీలాల్ ,నాగులు, ఆదినారాయణ, పొక్కిలి శీను, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి రాగిడి ని గెలిపించుకో తీరుతాం

### కార్పొరేటర్ బన్నాల గీత



**చిలుకానగర్, మార్చి 17 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి గారు ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత నివాసంలో కలిసి జరగబోయే ఎంపీ ఎన్నికలలో వారి పూర్తి మద్దతు, సహకారము ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ వారి పూర్తి మద్దతు, సహకారం ఎల్లవేళలా ఉంటుందని మల్కాజ్గిరిలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కృషిచేసి భారీ మెజారిటీ కోసం లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్ అందజేత



**చంద్రగిరి, మార్చి 17 (నిఘా న్యూస్):** ఆదివారం రాత్రి గడపగడపకు మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కోరుకొండ గ్రామంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పర్యటించారు. కోరుకొండ ఎస్సి పేటకు చేరుకోగానే పుట్టుకతోనే దివ్యాంగు లైన దేవరపల్లి చిన్న పోశయ్య దేవరపల్లి పెద్ద పోశయ్య ఇద్దరూ ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను కలిసి తమ బాధను వివరించి ఎక్కడికి వెళ్లాలన్న చాలా ఇబ్బంది పడుతున్నామని తమ ఇద్దరికీ ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తమ జక్కంపూడి రామ్మోహన రావు ఫౌండేషన్ ద్వారా గ్రామ పర్యటన పూర్తి కాకముందే అరగంట వ్యవధిలోనే ఆ ఇద్దరికి ట్రై సైకిళ్లు తెప్పించి అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలుపగా,గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

## కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి చేయాలి.



**వలిగొండ, మార్చి 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజపల్లి మాజీ సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని.ఇచ్చిన హామీ మేరకు కోలం 14 కులాలకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ. అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరమని లింగరాజు పల్లి మాజీ సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ అన్నారు. చేతివృత్తుల ఆధారం ఫై జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మరి కులస్తులు ఆర్థికంగా వెనుకబడి వృత్తిని నమ్ముకొని దుర్భారమైన జీవనాన్ని గడుపుతున్నారని. కుమ్మరి వృత్తి కి నూతన సాంకేతికం జోడించినట్లయితే వృత్తి కనుమరుగ అయ్యే అవకాశం ఉన్నందున కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో కుమ్మరులకు లబ్ధి చేకూరే అవకాశం ఉన్నట్లు వారు తెలిపినారు.

## సేవాలాల్ ల్ కప్ విజేత సింగరేణి



**కారేపల్లి, మార్చి 17 (నిఘా న్యూస్):** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి కికెట్ విజేతగా సింగరేణి మండలజట్టు నిలిచింది. గోరు బంజారా క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ కఫ్ లో సత్తా చాటిన సింగరేణి మండల జట్టు మొదటి స్థానంలో నిలిచింది. విజేతగా నిలిచిన సింగరేణి జట్టుకు నిర్వాహకులు రూ.50 వేల నగదుతో పాటు కఫ్‌ను అందజేశారు. విజేతగా నిలిచిన సింగరేణి జట్టును పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.



## ఘనంగా పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం

### అమ్మవారికి ఎమ్మెల్యే జక్కంపూడి పూజలు

**కోరుకొండ, మార్చి 17( నిఘా న్యూస్):** నరసాపురం గ్రామ దేవత అయిన పరదేశమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం వేడుకలలో భాగంగా నేడు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అమ్మవారిని సందర్శించి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి చెందారని ప్రతి ఏడాది నరసాపురం గ్రామంలో అమ్మవారి తీర్థ మహోత్సవ కార్యక్రమాలను ఐదు రోజుల పాటు కన్నుల పండవగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ తీర్థ మహోత్సవ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాలైన కణుపూరు, రాజవరం, తిరుమలాయపాలెం, వెదురుపాక బావోజిపేట, గాదరాడ, జంబుపట్నం గ్రామాల నుండి భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులను చెల్లించు కోవడం జరుగుతుందన్నారు. తీర్థ మహోత్సవం ఆఖరు రోజున నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మారిసెట్టి తేజోనాయుడు, చొంగ శివయ్య ఆలయ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటలు వారుతున్న బిఆర్ఎస్

- కాంగ్రెస్‌లో చేరిన తాటిపాముల గ్రామ ఎంపీటీసీ పార్వతమ్మ
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, మార్చి17 (నిఘా న్యూస్):** శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ ఎంపీటీసీ అంకె పార్వతమ్మ ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ, మండల నాయకుల సమక్షంలో ఎంపిటిసితో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంకె వెంకటయ్య, మాజీ సర్పంచ్ గంధం బజారు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పాలనలో ఎంపిటిసిలకు ఎలాంటి గుర్తింపు లేదని ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ తమను గుర్తించి ప్రాధాన్యత కల్పించడం సంతోష దాయకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బీరం రాజశేఖర్ రెడ్డి, సత్య శీలా రెడ్డి,గంధం రాజశేఖర్,కురుమన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో... ట్రాన్స్ ఫారం మెకానిక్ మృతి

### సానుభూతి ప్రకటించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, మార్చి17 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారు లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు.ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహం జిల్లా ఆస్పత్రికి చేరుకున్నదని తెలుసుకొని వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకరాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు సూచించారు.మృతుడి కుటుంబానికి తను ఎల్లవేళల అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఈ పరామర్శలో వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ కొత్తపల్లి ఎమ్మార్వో ఇంట్లో సోదాలు



**కరీంనగర్, మార్చ్ 17 (నిఘా న్యూస్):** నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడంతో పాటు బాధితుడి భూమిని ఆక్రమించిన కేసులో కరీంనగర్ జైలులో రిమాండ్లో ఉన్న కొత్తపల్లి మాజీ తహసీల్దార్ చిల్లా శ్రీనివాస్ ను శనివారం ఉదయం కోర్టు ద్వారా 48 గంటల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. అదే విధంగా కరీంనగర్ లోని శ్రీనివాస్ ఇల్లు, గెస్ట్ హౌస్లో సోదాలు నిర్వహించిన పోలీసులు పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న విషయం విధితమే, అయితే ఆదివారం హైదరాబాద్ మాదాపూర్ లోగల తన మరో ఇంటిలో కూడా సోదాలు నిర్వహించి అక్కడినుండి కూడా కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

ఆ 'పూర్వ' విద్యార్థులే..

# ఆపద్బాంధవులయ్యారు

### కష్టకాలంలో ఓదార్పుతో పాటు భరోసా నిచ్చిన స్నేహితులు



**పెబ్బేరు, మార్చి 17 (నిఘా న్యూస్):** ఒక వ్యక్తికి గాని కుటుంబానికి గానీ కష్టం వచ్చిందంటే వారికి ఓదార్పు ఎంతో అవసరం. ఆ ఓదార్పు తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు, స్నేహితులు ఇలా పలువురినుంచి లభించవచ్చు. ఆర్థిక లావాదేవీలతో అతలాకుతల మవుతున్న ఆ కుటుంబానికి స్నేహితుల ఓదార్పు ఎంతో సాంత్వన కలిగిస్తుంది. చిన్నతనం నుంచి తమతో కలిసి చదువుకుని, ఆటలాడిన ఓ మిత్రుడి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకుని పూర్వ మిత్రులందరూ కలిసి తలా కొంత పోగు చేసి వారింటికి వెళ్లి ఓదార్పునివ్వడమే కాకుండా ఆర్థికంగా అండగా ఉంటామని భరోసానివ్వడం వారికి ధైర్యాన్నిస్తుంది.

పెబ్బేరులోని గాంధీ హైస్కూల్ 1986-87 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న ఓ సహచరుడి కుటుంబంలోని బాధను పంచుకుని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల గ్రామానికి చెందిన కురుమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉండగా 1986-87నాటి గాంధీ హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రుల బృందం యాపర్ల గ్రామంలో తమ బాల్యమిత్రుడిని కలుసుకొని తమ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. బాల్యమిత్రుడు కురుమూర్తి కుతురు వివాహానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. బాల్య మిత్రబృందం కూతురు వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల గ్రామస్తులు బాల్యమిత్రులను అభినందించారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు జగదీష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గచ్చిబౌలి, ప్రభాకర్ ఏఓ, సురేష్, వెంకటరమణ రెడ్డి,గాండ్ల శంకర్, డా.భీమా నాయక్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్

### సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం

### కురుమ జెఏసి లీగల్ అడ్వైజర్ జక్కుల వంశీ కృష్ణ



**హైదరాబాద్, మార్చి 17 (నిఘా న్యూస్):** కురుమ, యాదవ కులానికి అన్యాయం చేయొద్దని కురుమ జెఏసి లీగల్ అడ్వైజర్ జక్కుల వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 శాతం ఉన్న కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 16కార్పొరేషన్లు చేయడం హర్షణీయమని అన్నారు. కురుమలు జనాభా లెక్కల ప్రకారం రెండు అతిపెద్ద సామాజిక వర్గం అయినా కూడా రాజకీయంగా ఎటువంటి సామాజిక న్యాయం జరుగలేదని అన్నారు. కురుమలు బిసి-బి, యాదవులు బిసి-డి కేటగిరిలోకి వస్తారని తెలిపారు. యాదవ, కురుమ కార్పొరేషన్ వలన కురుమ యాదవులకు అన్యాయం జరుగుతుందన్నారు. కురుమలకు, యాదవులకు వేర్వేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించి మల్లన్న, బీరప్ప పోటోలను బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల, కొంగల పాండు, పర్వతాలు, మహేందర్, బండారు శ్రీశైలం, హనుమంతు, సతీష్, శ్రీనాథ్, దయ్యల శ్రీను పాల్గొన్నారు.

# నామినికి మాండలిక బ్రహ్మ అవార్డు




**తిరుపతి, మార్చి17(నిఘా న్యూస్):** అమర రాజ సంస్థ తరపున రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సభలో ప్రముఖ పాత్రికేయుడు, కథా రచయిత నామిని సుబ్రహ్మణ్యం నాయుడును మాండలిక బ్రహ్మ అవార్డుతో సత్కరించారు. ఈ సమావేశంలో విశిష్ట అతిథి, తెలంగాణ ఎమ్మెల్సీ, ప్రజా గాయకుడు గోరటి వెంకన్న మాట్లాడుతూ నామిని మాకు మార్గదర్శి ఆయనను అనుసరించడం కష్టం.మహారచయిత, నామిని సరసన కూచోవడం అదృష్టం. తెలుగు వచన రచన ను శాసించాడు. నామిని ఊహాశక్తి గొప్పది అన్నారు. ప్రముఖ పాత్రికేయుడు తాడి ప్రకాష్ మాట్లాడుతూ రచయితలు అందరికీ అభిమానులు ఉంటారు. నామిని కి మాత్రమే ఆత్మాహుతి దళాలు ఉంటాయని అన్నారు. కాళోజీ అభినందనలు అందుకున్నాడు.బాపు మెప్పు పొందాడు. పతంజలి ప్రోత్సాహంతో పచ్చనాకు సాక్షిగా రాయించారు. అందులో ప్రతి వాక్యం చదువుకున్నాం.అప్పటికి పేరున్న గొప్ప రచయితలను బయటికి పంపిన వాడు అన్నారు. ప్రజా గాయకుడు పెంచల దాసు మాట్లాడుతూ అమ్మ గురించి గొప్పగా రాసిన వాడు నామిని. ఆయన రాసిన మాండలిక భాష మాకు ప్రేరణగా ఉండేది. ఆయన ఉన్న కాలం లో ఉండడం మన అదృష్టం అన్నారు. సభకు అధ్యక్షుడు భూమన్ మాట్లాడుతూ అక్షరానికి పట్టాభిషేకం జరుగుతున్న రోజు, మాండలిక బ్రంహోత్సవం. రాజగోపాల్ నాయుడుతో ఎంతో అనుభందం ఉంది. రాజకీయ, సాహిత్య, సేవా రంగాలలో అవిశ్రాంతంగా పనిచేశారు.ఇక నామిని ఈ పురస్కారం ఇవ్వడం మన అదృష్టం అన్నారు. చివరగా రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గల్లా రామ చంద్ర నాయుడు,గల్లా అరుణ కుమారి, డాక్టర్ గౌరినేని రమాదేవి తదితరులు నామిని దంపతులను మాండలిక బ్రాహ్మ అవార్డుతో స్వర్ణ కంకణం తొడిగి సత్కరించారు. తొలుత బొందు రామచంద్రా రెడ్డి ఉద్దీపన గీతంతో సభ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో నామిని కుటుంబ సభ్యులు, అరసం తిరుపతి జిల్లా ప్రతినిధులు యువశ్రీ మురళి, నేమిలేటి కిట్టన్న, వాకా ప్రసాద్, వేమూరి జయరాం ప్రసాద్,పురందర నాయుడు, గొర్రెపాటి రమేష్ పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి ఎంపీగా రాగిడిని గెలిపించుకుంటాం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల తీర్మానం

**ఉప్పల్, మార్చి 17(నిఘా న్యూస్):** మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విజయానికి అందరూ సమిష్టిగా కృషిచేసి భారీ మెజార్టీతో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ దయానంద ఎమ్మెల్సీ నవీన్ రావు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి దర్శకత్వంలో రహదారి కబ్జా

### నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం


### టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు : ఫలితం శూన్యం



**నల్లకుంట, మార్చి 17(నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్‌లో తిలక్ నగర్ రైల్వే బ్రిడ్జి పక్కన అనుకొని ఉన్న 20 ఫీట్ల రోడ్డును కొందరు కబ్జా చేసి అక్కడ అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని బస్తీ వాసులు ఆరోపించారు. ఈ విషయమై జిహెచ్ఎంసి సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఆదివారం తిలక్ నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ రైల్వే బ్రిడ్జికి ఆనుకుని ఉన్న వీధిలో 10 ఫీట్ల జిహెచ్ఎంసి రోడ్డు స్థలం, 15 ఫీట్ల రైల్వే స్థలం మొత్తం 25 ఫీట్ల స్థలాన్ని స్థానికంగా ఉండే రాజా చారి కుమారుడు గురునాథ్ స్వామి,లక్ష్మణ్ కుమారుడు రవి కుమార్ లు ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారనిఆయన తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాలపై 2011లో కోర్టును ఆశ్రయించామని, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. జిహెచ్ఎంసి కమిషనర్, తెలిపారు. జిహెచ్ఎంసి సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్, రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటున్నారని మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డికి, మున్సిపల్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అక్రమ బెల్ట్ షాపులపై కొరడా

**తూప్రాన్, మార్చి 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావాపూర్ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై తూప్రాన్ ఎస్ఐ శివానందం, సిబ్బంది రైడ్ చేయడం జరిగింది. అక్రమంగా విక్రయిస్తున్న బీరు బాటిళ్లు మందు సీసాలు 43 కాగా వీటి మొత్తం ఖరీదు 20వేల ఒక వంద దెబ్బై రూపాయలుగా గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. అక్రమంగా మధ్యాన్ని విక్రయిస్తున్న సురేందర్ రెడ్డి మరియు నాగరాజు లపై కేసు నమోదు చేశారు. అనతి కాలంలో ఎన్నికలు ఉన్నందున ఎలక్షన్ కోడ్ ను ప్రభుత్వం అమలు పరుస్తుందని అక్రమంగా మద్యం విక్రయిస్తున్నవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని చట్టాన్ని వ్యతిరేకిస్తూ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివానందం తెలిపారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com